సాక్షి 24|7
సూర్యాపేట
శనివారం 19-8-2017

అప్ అండ్ డౌన్..!

- 24 గంటల విద్యుత్ వాడకంలో భారీ వ్యత్యాసం
- గత సంవత్సరంతోపోలిస్తే అత్యధికంగా 10.72 మిలియన్ యూనిట్ల నుంచి 1.35 ఎంయూకు పడిపోయిన విద్యుత్ వినియోగం
- పది రోజుల వ్యవధిలోనే వినియోగంలో హెచ్చుతగ్గులు
- బోరుబావుల్లో అడుగంటిపోతున్న భూగర్భజలాలు
- గతేడాదితో పోలిస్తే స్వల్పంగా పెరిగిన నీటిమట్టాలు

నల్లగొండ : ఇరవై నాలుగు గంటల విద్యుత్ సరఫరాలో అనూహ్యామార్పులు చోటుచేసుకుంటున్నాయి. వ్యవసాయానికి రెండు విడతల్లో తొమ్మిది గంటల విద్యుత్ రద్దు చేసి నిరంతరాయంగా సరఫరా చేస్తున్నా కరెంట్ వినియోగంలో భారీ హెచ్చుతగ్గులే కనిపిస్తున్నాయి. అందుకు గల కారణాలు అధికారులు చెబుతున్నట్టుగా వర్షాలు కురిసినప్పుడు విద్యుత్ వాడకం క్రమేపీ

- మిగతా 2లో ▶





బతుకమ్మ పండుగంటే తెలంగాణ సంప్రదాయానికి పెట్టింది పేరు. తీరొక్క పూలతో తొమ్మిదిరోజుల పాటు మహిళలు, యువతులు అత్యంత వైభవంగా జరుపుకునే వేడుక. పల్లె అందాలను పోగు చేసి తెలంగాణ గొప్పతనాన్ని చాటిచెప్పేలా జరుపుకునే ఈ పండుగకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యమిస్తోంది. ఈక్రమంలో నిధులు విడుదల చేసి వేడుకలను జరుపుతోంది. ఇందులో భాగంగా మరో అడుగు ముందుకేసి ఈ ఏడాది పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ కానుకగా చీరలు పంచేందుకు నిర్ణయించింది. దీంతో వారిలో సర్వత్రా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.


- ఆడబిడ్డలకు చీరలు అందజేసేందుకు ప్రభుత్వ నిర్ణయం
- వచ్చేనెల 18 నుంచి పంపిణీకి సన్నాహాలు
- జిల్లాలో 3,51,937 మంది లబ్ధిదారుల గుర్తింపు
- ఆనందంలో తెలంగాణ ఆడపడుచులు

బతుకమ్మ వేడుక.. చీర కానుక

హుజూర్‌నగర్ :

తెలంగాణ సంప్రదాయ పండుగల్లో ఒకటైన బతుకమ్మను మహిళలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక సందడి వాతావరణంలో తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పూల పండుగకు ఉన్న విశిష్టత అంతా ఇంతా కాదు. అలాగే తెలుగిళ్లలో ఆడపడుచులకు చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా చీర పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంప్రదాయానికి అనుగుణంగా బతుకమ్మ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న కుటుంబాల్లోని మహిళలకు చీరలు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి

- మిగతా 2లో ▶



మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురేంద్ర మోహన్

జిల్లాలోని ప్రతి మండలంలో వచ్చేనెల 30వ తేదీ నాటికి రెండువేల మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ సురేంద్రమోహన్ ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణంపై హుజూర్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారుల దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌చేయడంతో పాటు వారి పేరుతో బ్యాంకు ఖాతాలను కూడా ప్రారంభించాలని సూచించారు.

- హుజూర్‌నగర్ - వివరాలు 16లో

దొంగాట పేరుతో ర్యాగింగ్

- వివరాలు 3లో

విద్యాభివృద్ధికి స్ప్రెడ్ ఇండియా తోడ్పాటు

సూర్యాపేటరూరల్ :



నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

విద్యాభివృద్ధికి స్ప్రెడ్ ఇండియా ఎంతగానో తోడ్పాటు అందిస్తోందని ఆ సంస్థ కోఆర్డినేటర్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలంలోని బాలెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రూ.60 వేల విలువ చేసే 1,800 నోట్‌పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలెంల ఉన్నత పాఠశాల అభివృద్ధికి స్ప్రెడ్ ఇండియా సంస్థ 15 సంవత్సరాలుగా సేవలు అందిస్తోందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే నిధులే కాకుండా స్ప్రెడ్ ఇండియా సంస్థ ద్వారా పటేల్ శ్రీధర్‌రెడ్డి బాలెంల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తోందని వెల్లడించారు. పాఠశాలల కంప్యూటర్ టీచర్, హిందీ టీచర్, క్రాఫ్ట్ టీచర్లను ఏర్పాటు చేసి సంస్థ ద్వారా నెలకు రూ.27 వేలు వేతనాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మారేపల్లి ప్రభాకర్, పాఠశాల హెచ్‌ఎం శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్రీను, రమేష్‌బాబు, ఉప్పలమ్మ, మల్లేశ్వరి, స్ప్రెడ్ హాస్టల్ ఇన్‌చార్జి ఆవుల ప్రసాద్, నాయకులు యాదవరెడ్డి, తాడూరి వెంకన్న, తిరుమల్, రవి, మల్లేష్, ఉప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొలిశెట్టి కృష్ణయ్య

కోదాడఅర్బన్ :



బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోదాడ నియోజకవర్గానికి చెందిన బొలిశెట్టి కృష్ణయ్యను నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణయ్య ప్రస్తుతం బీజేపీ మజ్దూర్‌మోర్చా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌లో క్రియాశీలక కార్యకర్తగా పనిచేసిన కృష్ణయ్యగతంలో పార్టీ పదవులతో పాటు కోదాడ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, దేవాలయ కమిటీలో సభ్యుడిగా పనిచేశారు. ఈ సంర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అప్ అండ్ డౌన్..!

▶ **మొదటి పేజీ తరువాయి**

పడిపోతోందని, మిగిలిన రోజుల్లో మాత్రం డిమాండ్ భారీగానే ఉంటుందని అంటున్నారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి 17 వరకు విద్యుత్ వినియోగాన్ని పరిశీలిస్తే మాత్రం అంచనాలు వేర్వేరుగా ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అతి భారీ నుంచి అతి తక్కువ స్థాయిలో విద్యుత్ వాడకం జరుగుతోంది. ఈ నెల 1న ఉమ్మడి జిల్లాలో 26.70 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం కాగా...గతేడాది అదే రోజున 15.98 మిలియన్ యూనిట్లు మాత్రమే వాడారు. అంటే కిందటేడుతో పోలిస్తే విద్యుత్ వాడకం రికార్డుస్థాయిలో 10.72 మిలియన్ యూనిట్లకు పెరిగింది. మళ్లీ ఈనెల 17న విద్యుత్ వాడకం 24.50 మిలియన్ యూనిట్లకు చేరింది. గతేడాది అదే రోజున 23.15 మిలియన్ యూనిట్లు విద్యుత్ వినియోగించారు. కిందటేడుతో పోలిస్తే విద్యుత్ వినియోగం 1.35 మిలియన్ యూనిట్లకు పడిపోయింది. మొత్తంగా చూసినట్లయితే ఈ నెల 1 నుంచి 17 వరకు విద్యుత్ వినియోగం వరుసగా 26, 25, 21, 22, 24 మిలియన్ యూనిట్లుగా నమోదైంది. వ్యవసాయానికి రెండు విడతలు తొమ్మిది గంటల పాటు విద్యుత్ సరఫరా చేసిన గతేడాది ఆగస్టులో కూడా జిల్లాలో విద్యుత్ వినియోగం 15.98, 19.53,22.46, 23.15, 23.45 మిలియన్ యూనిట్లుగా నమోదైంది.

స్వల్పంగానే పెరిగిన నీటిమట్టాలు...

బోరుబావుల పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్న ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరా పైన విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు తొలగించాలని లేదంటే నిరంతర విద్యుత్ వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతాయని విద్యుత్ శాఖ అధికారులు చెప్తున్నారు. భూగర్భ జల వనరుల నివేదిక ప్రకారం నల్లగొండ జిల్లాలో గతేడాది జూలైతో పోలిస్తే ఈ ఏడాది జూలైలో భూగర్భ జల మట్టాలు కేవలం 3.73 అడుగులు మాత్రమే పెరిగాయి. గతేడాది జులైలో భూగర్భ జలమట్టాలు 16.18 అడుగుల లోతులో ఉండగా...ఈఏడాది అదే రోజుల్లో 12.44 అడుగులకు నీటి మట్టాలు పెరిగాయి. పెద్దవూర, చండూరు, కట్టంగూరు మండలాలు మినహాయిస్తే మిగిలిన 28 మండలాల్లో నీటి మట్టాలు ఆశాజనకంగానే ఉన్నాయి. దేవరకొండ డివిజన్‌లో మండలాల్లో నీటి మట్టాలు గతేడాది 18.43 అడుగుల లోతులో ఉండగా ప్రస్తుతం 14.03కు పెరిగాయి. అదే మిర్యాలగూడ డివిజన్‌లో అయి తే 12.10 అడుగుల నుంచి 9.62 అడుగులు, నల్లగొండ డివిజన్‌లో 16.55 అడుగుల నుంచి 12.75 అడుగులకు నీటి మట్టాలు పెరిగినట్లు భూగర్భజల వనరుల శాఖ గణాంకాలు చెప్తున్నాయి.

24 గంటల విద్యుత్ వినియోగంలో హెచ్చుతగ్గులు (గతేడాదితో పోలిస్తే)

ఆగస్టు 2016		ఆగస్టు 2017	
(1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు)			
కోటా	వినియోగం	కోటా	వినియోగం (మిలియన్ యూనిట్లు)
17.62	– 15.98	18.30	– 26.70
17.62	– 16.18	18.30	– 24.77
17.62	– 17.07	18.30	– 26.09
17.62	– 17.07	18.30	– 26.36
17.62	– 19.53	18.30	– 24.99
(మళ్లీ 13వ తేదీ నుంచి 17 వరకు పరిశీలిస్తే)			
17.62	– 22.75	18.30	– 21.81
17.62	– 23.49	18.30	– 22.02
17.62	– 23.47	18.30	– 25.11
17.62	– 22.46	18.30	– 24.91
17.62	– 23.15	18.30	– 24.50

పీడీఎస్ బియ్యం పట్టివేత

మద్దిరాల (తుంగతుర్తి) : పీడీఎస్ బియ్యం పట్టుకున్న సంఘటన శుక్రవారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది.స్థానిక ఎస్‌ఐ బలరాం నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన శ్రీరాం రాము అనే వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. ఈ దాడిలో ఏఎస్‌ఐ యాదగిరి, జమీందర్ ఎన్.శ్రీనివాస్, వెంటరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు



పోలీసుల అదుపులో నిందితులు

చివ్వెంల (సూర్యాపేట) : అక్రమంగా నల్లబెల్లం విక్రయిస్తున్న వారిపై శుక్రవారం ఎస్.ఎల్. హనుమంత్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని వాల్యతండా ఆవాసం జగన్‌తండాకు చెందిన ధరావత్ నాగులు ఇంట్లో 30 కేజీల నల్లబెల్లం, 2 లీటర్ల నాటుసారా, అదేవిధంగా ఆత్మకూర్(ఎస్) మండలం పాత సూర్యాపేట ఆవాసం పాశం తండాకు చెందిన సుంకరబోయిన లింగయ్య ఇంట్లో 40 కేజీల నల్లబెల్లం, 2 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. బెల్లం, సారా విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

కాల్వలోకి దూసుకెళ్లిన ఆటో.. ఇద్దరికి గాయాలు



గాయపడిన వ్యక్తి

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ ఎన్‌ఎస్‌పీ కాలువ వద్ద శుక్రవారం ఓ ఆటో బోల్తా పడిన సంఘటనలో ఇద్దరి గాయాలు కాగా ఆటో కాలువలో పడింది. కోదాడ నుంచి మేళ్లచెర్వుకు ప్రయాణికులతో వెళుతున్న ఆటో ఒక్కసారిగా అదుపు తప్పి గుడిబండ రోడ్‌లోని ఎన్ఎస్‌పీ కాలువలోకి దూసుకెళ్లిది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు



సమావేశంలో మాట్లాడుతున్న నాగన్నగౌడ్

హుజూర్‌నగర్ : అసంఘటితరంగ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన ఆ సంఘం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. కార్మికులకు జీవన భద్రత, పనికి తగిన వేతనాలు అందజేయకుండా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నాయన్నారు. వివిధరంగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డు నిధులను కూడా ఇతర రంగాలకు మళ్లించడం దారుణమన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల అమర్‌నాథరెడ్డి, బెల్లంకొండగురవయ్య, ముస్తఫా, ముక్కంటి, కె.వెంకటరెడ్డి, జానయ్య, నర్సింహారావు, సావిత్రి, వెంకటమ్మ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుక.. చీర కానుక

▶ **మొదటి పేజీ తరువాయి**

చేయగా చేనేత చీరలు పంపిణీకి సిద్ధం చేస్తున్నారు.

రెండు, మూడు స్టాక్ పాయింట్ల ద్వారా..

బతుకమ్మ తొలి రోజున ఎంగిలి పూల పండుగగా, చివరి రోజున సద్దుల బతుకమ్మగా మహిళలు జరుపుకుంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 20న ఎంగిలి పూల బతుకమ్మ జరగనుండగా, 15వ తేదీ నుంచి పండుగ వాతావరణం నెలకొంటుంది. దీంతో ఆ సమయానికి మహిళలకు చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. చీరల పంపిణీ కోసం గ్రామ రెవెన్యూ అధికారులు, రేషన్ షాపు డీలర్లకు అవగాహన కల్పిస్తున్నారు. అర్హులైన ప్రతి మహిళను చీరల పంపిణీ జాబితాల్లో చేర్చి గ్రామాల వారీగా పౌరసరఫరాల శాఖ వెబ్ సైట్‌లో పొందుపరుస్తారు. ఆ తర్వాత జిల్లాలో తేలిన లబ్ధిదారుల సంఖ్యకు అనుగుణంగా చీరలు తెప్పించి రెండు,మూడు స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి నిల్వ చేస్తారు. అక్కడి నుంచి గ్రామాలకు చీరలు పంపించి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు.

జిల్లా వ్యాప్తంగా 3.51 లక్షల మందికి..

బతుకమ్మ పండుగ సందర్భంగా 18 ఏళ్లు నిండిన మహిళలకు చీరలు పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం తెల్లరేషన్ కార్డులు కలిగిన కుటుంబాల్లోని 18ఏళ్లు నిండిన వారి జాబితా సిద్ధం చేశారు. ఇలా మొత్తం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో గల 23 మండలాల్లో 3.51 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నట్లు తేలగా వీరి కోసం చీరలు సిద్ధం చేస్తున్నారు. అయితే చీరల పంపిణీ విషయం రేషన్ డీలర్ల ద్వారా చేస్తారా.. మహిళా సంఘాలకు అప్పగిస్తారా అనేది ఇంకా నిర్ణయించలేదు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులను ఈ కార్యక్రమంలో భాగస్వాయులుగా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వచ్చే నెల 18వ తేదీ నుంచి చీరలు పంపిణీ చేయనున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే వీటిని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయనుంది.

మండలాల వారీగా లబ్ధిదారులు

1.	హుజూర్‌నగర్	17,997	13.	నడిగూడెం	9,805
2.	మఠంపల్లి	13,368	14.	తుంగతుర్తి	4,601
3.	గరిడేపల్లి	17,313	15.	తిరుమలగిరి	3,270
4.	నేరేడుచర్ల	11,790	16.	జాజిరెడ్డిగూడెం	10,302
5.	పాలకీడు	8,140	17.	మద్దిరాల	10,484
6.	మేళ్లచెరువు	12,576	18.	నాగారం	10,498
7.	చింతలపాలెం	11,963	19.	నూతన్‌కల్	11,825
8.	కోదాడ	33,294	20.	సూర్యాపేట	42,867
9.	అనంతగిరి	1,000	21.	ఆత్మకూరు ఎస్	17,850
10.	చిలుకూరు	13,392	22.	చివ్వెంల	16,107
11.	మోతె	15,303	23.	పెన్‌పహాడ్	13,508
12.	మునగాల	14,684			

దొంగాట పేరుతో ర్యాగింగ్

- పాలిటెక్నిక్ విద్యార్థిపై సీనియర్ల ఘాతుకం
- జిల్లాలో బయటపడిన ర్యాగింగ్ భూతం
- సంఘటనపై విచారణ జరుపుతున్న పోలీసులు

సాక్షి, యాదాద్రి :

ర్యాగింగ్ విషసంస్కృతి జిల్లాలో శుక్రవారం వెలుగు చూసింది. నడుస్తున్న కళాశాల బస్సులోనే దొంగాట పేరుతో జూనియర్ విద్యార్థిని సీనియర్ విద్యార్థులు చితక బాదారు. తీవ్రంగా దెబ్బలు తిన్న విద్యార్థి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈవిషయం వెలుగులోకి వచ్చింది. యాదాద్రిభువనగిరి జిల్లాలోని బీబీనగర్, భూదాన్‌పోచం పల్లి, భువనగిరి, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట మండలాల్లో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఎంబీఏ, ఫార్మసీ కళాశాలలు ఉన్నాయి. స్థానిక విద్యార్థులతో పాటు హైదరాబాద్ నుంచి ఆయా కళాశాలలు బస్సుల్లో విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. ఇందుకోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాయి. అయితే కళాశాలల్లో ర్యాగింగ్‌పై అవగాహన సదస్సులను పోలీసుశాఖ అప్పుడప్పుడు నిర్వహిస్తుంది. దీంతో సీనియర్ విద్యార్థులు జూనియర్లను బస్సుల్లో వేధిస్తూ ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారు.

బయటికి చెప్పని విద్యార్థులు

ర్యాగింగ్ చేస్తున్నప్పటికీ చాలా మంది విద్యార్థులు బయటికి చెప్పకపోవడంతో వెలుగుచూడడం లేదు. బస్సుల్లో విద్యార్థిని, విద్యార్థులతోపాటు అధ్యాపకులు వెళ్తుంటారు. కాని ర్యాగింగ్ చేసే సమయంలో బస్సులో ఉన్న వారెవరూ నోరెత్తని సంఘటనలు ఉంటాయని విద్యార్థులు చెబుతున్నారు. ఒకవేళ ఎవరైనా ఎదురిస్తే వేధించడం, హేళన చేయడం, మానసికంగా, శారీరకంగా హింసించే చర్యలు ఉంటాయని విద్యార్థులు చెబుతున్నారు. సీనియర్ల పేరుతో జూనియర్లకు పలు రకాల పనులు చెబుతూ ఎవరైనా చేయనంటే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నిర్ణీత సమయంలో స్థాయికి మించిన నోట్స్ రాయమని, వారికి కావాల్సిన పనులు చేయమని హుకుం జారీ చేస్తున్నారు. కాదు కూడదంటే నిరంకుశంగా వ్యవహరిస్తుంటారని చెబుతున్నారు. సీనియర్ల పేరుతో జూనియర్ల వేధింపులు కళాశాలలు ప్రారంభమైన ఆరు నెలల వరకూ కొనసాగుతూనే ఉంటాయని చెబుతున్నారు. వేధింపులపై కళాశాలల్లో ఫిర్యాదు చేస్తే కౌన్సెలింగ్ చేసి వదిలివేస్తున్నారు తప్పితే ఎవరిపై చర్యలు తీసుకోవడం లేదు. దీంతో కౌన్సెలింగ్ పొందిన వారు తిరిగి ఫిర్యాదు చేసిన వారిపై మరింత ఎక్కువ ర్యాగింగ్‌కు పాల్పడుతున్నారు. దీంతో ఎవరికి చెప్పినా లాభం లేదని విద్యార్థులు మౌనంగా బాధలను అనుభవిస్తున్నారు. పోలీసులు, కళాశాలల్లో ర్యాగింగ్‌పై అవగాహన సదస్సులు, ర్యాగింగ్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడితే తీసుకునే చర్యలను వివరించాల్సి ఉంది.



పోలీసులతో మాట్లాడుతున్న బాధిత విద్యార్థి

పాలిటెక్నిక్ విద్యార్థిపై దాడి

తాజాగా బీబీనగర్ టీడీఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఆటోమొబైల్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ముత్యాల గిరిధర్‌పై అదే కళాశాలకు చెందిన సీనియర్ విద్యార్థులు సమీర్, నర్సింహ, శశికాంత్‌లు దాడి చేసి తీవ్రంగా కొట్టారు. హైదరాబాద్ లింగోజిగూడేనికి చెందిన గిరిధర్‌తోపాటు ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు చెందిన బస్సులో వచ్చిపోతుంటారు. రోజువారిగానే బస్సులో ఇంటికి వెళ్తున్న సమయంలో దొంగాట ఆడడానికి వెనక్కి రమ్మన్నారు. వెళ్లిన గిరిధర్‌ను రూ.1500 ఇవ్వమని డిమాండ్ చేశారు. ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించినందుకు అతనిని వంచి వీపుపై నడుస్తున్న బస్సులోనే తీవ్రంగా కొట్టడంతో వాతలు వచ్చాయి. జాతీయ రహదారిపై మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ నుంచి ఉప్పల్ వరకు గిరిధర్‌ను పలుమార్లు కొట్టారు. ఏమిటి ఈదౌర్జన్యమని సీనియర్లను ప్రశ్నించిన గిరిధర్ ఎల్లుండి మళ్లీ కొడుతాం రా అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. ఇంటికి చేరుకున్న గిరిధర్ తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో వారు వెంటనే ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. విద్యార్థులు చదువుతున్న కళాశాల యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ పరిధిలో ఉన్నందున అక్కడికి వెళ్లాలని సూచించారు. దీంతో బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ముగ్గురిపై గిరిధర్ ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

జూదరులకు జరిమానా

హుజూర్‌నగర్ : పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడిన నిందితులకు జరిమానా విధిస్తూ శుక్రవారం స్థానిక కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎన్.మంజుల తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే ఈనెల 14న మఠంపల్లి మండలం భీల్యానాయక్ తండా సమీపంలో బహిరంగ ప్రదేశంలో అందర్ బాహర్ అనే పేకాట ఆడుతూ బాణోతు బిలా, బాణోతు నాగు, బాణోతుసైదాలు పట్టుబడ్డారు. మఠంపల్లి ఎస్ఐ నరేష్ వారి వద్ద నుంచి రూ.2,350లు నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. నేరాన్ని అంగీకరించిన నిందితులకు ఒక్కొక్కరికి రూ.200 జరిమానా లేదా 15రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

పురుగుల మందుతాగి రైతు బలవన్మరణం

కనగల్(నల్లగొండ) : పురుగుల మందు సేవించి రైతు బలవన్మరణానికి పాల్పడిన ఘటన గురువారం రాత్రి పొనుగోడులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన యాకాలపు గిరిబాబు(40) తనకున్న రెండు ఎకరాల భూమిలో పత్తి సాగు చేస్తున్నాడు. సాగులో వరుస నష్టాలు రావడంతో ఆర్థిక ఇబ్బందులు అధికమయ్యాయి. ఈ సంవత్సరం సైతం చేను ఆశాజనకంగా లేకపోవడంతో అప్పులు ఎలా తీరుతాయేనన్న బెంగతో మనస్తాపం చెందిన గిరిబాబు గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులమందు సేవించి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మార్గ మధ్యలో మృతి చెందాడు.

బైక్ అదుపు తప్పి మహిళ మృతి

చివ్వెంల(సూర్యాపేట) : అతి వేగంగా వెళ్తున్న బైక్ అదుపు తప్పి కిందపడడంతో మహిళ మృతి చెందింది. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూర్(ఎస్) మండలం ఏపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్య, రాములమ్మల కుమార్తె ఇరుగు ప్రశాంతి(21)ని అదే మండలం తుమ్మల పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిపించారు. ఈక్రమంలో భార్యభర్తల ఘర్షణ చోటుచేసుకోవడంతో ఏపూర్‌లో తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఈ క్రమంలో ఇటీవలే బీఈడీ ప్రవేశ పరిక్షలో ఉత్తీర్ణురాలు కావడంతో ఆన్‌లైన్‌లో ప్రవేశ కళాశాల ఎంపిక కోసం సూర్యాపేటకు సోదరుడు శ్యాం బైక్‌పై వెళ్తుంది. మార్గ మధ్యలో సూర్యాపేట–ఖమ్మం రహదారిపై మండలం కేంద్రంలో బైక్ అదుపు తప్పింది. ఈప్రమాదంలో వెనుక కూర్చున్న ప్రశాంతి కిందపడడంతో సూర్యాపేట నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న టాటాసుమో ఆమె పై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈప్రమాదంలో సోదరుడు శ్యాం, మూడు సంవత్సరాల కుమారుడు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలికి కుమారుడు ఉన్నాడు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



మృతిచెందిన చిన్నా

కోదాడఅర్బన్ : చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు విద్యుత్ ఎర్త్ వైర్ తగిలి మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామ శివారులోని వాగులో చోటు చేసుకుంది. కోదాడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్ల చెర్వు మండలం సాధు తండాకు చెందిన తేజావత్ చిన్నా(35) తన మిత్రులతో కలిసి సరదాగా గణపవరం శివారులోని దేవుడి బావి వాగులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో అతడు వాగు కట్ట ఎక్కేందుకు దగ్గరలోని విద్యుత్ వైర్‌ను పట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై చిన్నా భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ హెడ్ కానిస్టేబుల్ ఆనంద్‌నాయక్ తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..



శ్రీను మృతదేహం

పెద్దఅడిశర్లపల్లి(దేవరకొండ) : చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన పీఏపల్లి మండలం కోదండాపురంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. కోదండాపురం గ్రామానికి చెందిన కంబాలపల్లి శ్రీను(25)ఈనెల 13న భార్యతో గొడవ పడి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. తీవ్రగాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, నాలుగు నెలల కుమారుడు ఉన్నాడు. మృతుడి తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

కారు, బైక్ ఢీ.. యువకుడి దుర్మరణం



క్రిష్ణ మృతదేహం

చివ్వెంల(సూర్యాపేట) : కారు, బైక్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు, ఈసంఘటన మండల పరిధిలోని అక్కలదేవిగూడెం గ్రామ శివారులో సూర్యాపేట–ఖమ్మం రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన గుద్దేటి క్రిష్ణ(24) వృత్తి రీత్యా రోలర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో గురువారం గ్రామంలో స్నేహితుడి వివాహానికి హాజరై సాయంత్రం వధూవరులతో కలిసి ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రానికి వెళ్లాడు. కాగాగ్రామంలో ఇంటి వద్ద సెల్‌ఫోన్ మరిచిపోవడంతో శుక్రవారం ఉదయం బైక్‌పై వచ్చి తిరిగి ఆత్మకూర్(ఎస్)కు వెళ్తుండగా మార్గమధ్యలో అక్కలదేవిగూడెం శివారులో సూర్యాపేట నుంచి ఖమ్మం వెళ్తున్న కారు ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్రిష్ణను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. కాగా మార్గమధ్యలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. శనివారం మృతుడు తన పెళ్లి చూపుల కోసం వేరే గ్రామానికి వెళ్లాల్సి ఉండగా ఈ ఘటన చోటు చేసుకోవడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు, మృతుడి తండ్రి చిన్నతనంలో చనిపోవడంతో తల్లి పెంచి పోషించింది.

సెలవు ఇవ్వలేదని..

- పాఠశాల భవనంపై నుంచి దూకిన విద్యార్థిని
- పరిస్థితి విషమం.. ఆస్పత్రికి తరలించిన ఉపాధ్యాయులు

నార్కట్‌పల్లి(నకిరేకల్) : సెలవు ఇవ్వలేదని ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థిని హాస్టల్ భవనం రెండవ అంతస్తు నుంచి దూకింది. ఈ సంఘటన శుక్రవారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు, భవనం యాజమాని తెలిపిన వివరాల ప్రకారం.. కట్టంగూర్ మండలానికి చెందిన ఎస్సీ గురుకుల బాలికల హాస్టల్‌ను నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నారు. పాఠశాలలో నల్లగొండకు చెందిన పెద్దమోని జీవిత 8వ తరగతి చదువుతోంది. జీవిత పుట్టిన రోజు సందర్భంగా ఇంటికి వెళ్తానని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు తెలియజేసినప్పటికి విద్యార్థినిని పంపించలేదు. దీంతో ఉదయం బ్రేక్ ఫాస్ట్ సమయంలో తోటి విద్యార్థులు కిందకు వస్తున్న విషయాన్ని గమనించింది. హాస్టల్ నుంచి వెళ్లిపోయేందుకు హాస్టల్ రెండవ అంతస్తు నుంచి తన బ్యాగ్‌ను వేసి అనంతరం తాను వెనుక నుంచి దూకింది. దీంతో తీవ్రగాయ్యాలు అయ్యాయి. తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలియజేయడంతో 108 సహా యంతో కామినేని ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థినిని కంప్యూటర్ ఆపరేటర్ శ్రవణ్, వైస్ ప్రిన్సిపాల్ రాధలు నల్లగొండ ఆస్పత్రికి తీసుకెళ్లారు. జీవిత ఈనెల 9వ తేదీన ఇంటి నుంచి పాఠశాలకు వచ్చింది. గురువారం జీవిత తల్లిదండ్రులు వచ్చి పండ్లు ఇచ్చి వెళ్లారని పాఠశాల అధ్యాపకురాలు తెలిపారు. ప్రిన్సిపాల్ పాఠశాలకు రాకపోవడంతో వైస్ ప్రిన్సిపాల్ రాధ విద్యార్థిని జీవితను ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి పాఠశాలకు వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నల్లగొండప్రభుత్వ ఆస్పత్రిలో జీవిత చికిత్స పొందుతుంది.



చికిత్స కోసం తరలిస్తున్న దృశ్యం

పాఠశాలలో వసతులు కరువు

పాఠశాలలో వసతులు సక్రమంగా లేవని, బాత్‌రూమ్స్, ప్రహరీ లేక పోవడం, విద్యార్థులచే పనిచేయిస్తున్నట్లు పేర్కొంటున్నారు. గతంలో విద్యార్థినుల తల్లిదండ్రులు పాఠశాలలో వసతులు సక్రమంగా లేకపోవడంపై ఉపాధ్యాయులకు తెలియజేసినా ఫలితం లేకుండాపోయింది. సంబంధిత జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం, పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది అధికార పార్టీ నాయకుల బంధువులు పనిచేయడంతో విద్యార్థులను సక్రమంగా పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం

28.0°/24.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



యాదాద్రి సమాచారం

- ఉదయం 3 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 3 గంటల నుంచి 3 : 30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 3 : 30 గంటల నుంచి 4 : 00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 4 : 00 గంటల నుంచి 5 : 00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 5 : 00 గంటల నుంచి 6 : 15 గంటల వరకు సహాస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 6 :15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12 : 00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12 : 30 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7 : 00 గంటల నుంచి రాత్రి 8 :15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8 :15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు,
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ధ్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8 : 30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం, 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



జీవన ఎరువులు.. ప్రాముఖ్యం

- పెట్టుబడులు తగ్గడంతో పాటు భూసారం పెరుగుదల
- ఈ ఎరువుల వల్ల భూమిలోని సూక్ష్మజీవులు పెరిగే అవకాశం
- కొండమల్లేపల్లి ఏఓ విజయ్‌రెడ్డి సలహాలు, సూచనలు



వరిపొలంలో పెరిగిన పేర్న్ జాతికి చెందిన చిన్న మొక్కలు

కొండమల్లేపల్లి (దేవరకొండ) :

పంటల సాగులో అధిక మొత్తంలో రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల భూమిలోపల, ఉపరితలంపై ఉన్న పర్యావరణం కలుషితం అవడమే కాకుండా రైతులకు పెట్టుబడుల విషయంలో అధిక భారం పడుతోంది. ఈ నేపథ్యంలో సమగ్ర భూసార సంరక్షణ పద్ధతి ఎంతో ముఖ్యమైందిగా గుర్తించడం జరిగింది. దీనిలో సేంద్రియ ఎరువుల వాడకంతో పాటు జీవన ఎరువుల వాడకం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. జీవన ఎరువులు అంటే భూమిలో నానాటికి తగ్గుముఖం పడుతున్న సూక్ష్మాంగ జీవులతో మొక్కలకు పోషకపదార్థాలను, పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. జీవన ఎరువులు భూమిలో వేసినప్పుడు వాటిలో ఉన్న సూక్ష్మజీవుల సంఖ్య అనుహ్యంగా పెరిగి మొక్కలు చురుగ్గా పెరగడానికి వివిధ పోషకాలతో పాటు హార్మోన్లు అందిస్తాయి. ఈ నేపథ్యంలో జీవన ఎరువులపై రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కొండమల్లేపల్లి మండల వ్యవసాయాధికారి విజయ్‌రెడ్డి సూచిస్తున్నారు. సాగులో జీవన ఎరువుల ప్రాధాన్యాన్ని వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే..





విజయ్‌రెడ్డి, ఏఓ, కొండమల్లేపల్లి

నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువులు

రైజోబియం

లెగ్యూమ్ జాతి పంటలు అనగా అపరాల(పప్పు జాతి) పంటలకు నత్రజని అందించే జీవన ఎరువుగా దీనిని వాడాలి. పప్పుజాతి పైర్లలో ముఖ్యమైనవి కంది, పెసర, మినుము, శనగ వంటి పైర్లకు వేరుశనగ, సోయాచిక్కుడు వంటి నూనెగింజల పంటకు రైజోబియం కల్చర్‌ను విత్తనానికి పట్టించి ఉపయోగించాలి.

అజొల్లా-అనాబినా

ఈ జీవన ఎరువు నీటిపై తేలియాడుతూ వరిపొలంలో పెరిగే పేర్న్ జాతి చిన్న మొక్క అయిన అజొల్ల-అనాబినా అనే సైనా బ్యాక్టీరియాకు ఆశ్రయం కల్పించి నత్రజనిని స్థిరీకరించడంతో పాటు వరి పైరుకు అందుబాటులో ఉపయోగపడుతుంది. ఇది భూమి యొక్క భౌతిక గుణాలను, భూసారాన్ని పెంపొందిస్తుంది.

అజోస్పైరిల్లమ్

ఈ మధ్య కాలంలో దీని ప్రాముఖ్యాన్ని గుర్తించడం జరిగింది. ఈ బ్యాక్టీరియా వేర్ల చుట్టూ పెరుగుతూ అవకాశం ఉన్న చోట వేర్లలో చొరబడి కూడా జీవిస్తాయి. ఈ కారణంగా ఈ జీవన ఎరువు స్థిరీకరించిన నత్రజని నేరుగా మొక్కకు ఎక్కువ శాతం అందుబాటులో ఉంటుంది. ఈ జీవన ఎరువును లెగ్యూమ్ జాతి పంటలకు తప్పించి మిగతా పంటలకు వాడవచ్చు. వరి, చెరుకు, పత్తి, మిర్చి, జొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు మొదలైన పంటలకు ఇది బాగా ఉపయోగపడుతుంది.





చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
రూ.132	రూ.155

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

భక్తిశ్రద్ధలతో శ్రావణపూజలు

సూర్యాపేట :

పట్టణంలో శ్రీసంతోషిమాత దేవాలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా సంతోషిమాత అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు సమర్పించిన నూతన వస్త్రాలతో అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు ఉద్యాపన వ్రతం వడిబియ్యం నిర్వహించారు. మహిళలు అమ్మవారికి చీరెలు, గాజులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశంగుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, ఉత్సవ కన్వీనర్లు నరేంద్రుణి విద్యాసాగర్‌రావు, దయాకర్, తాళ్లపల్లి రామయ్య, బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న మహిళలు



తాళ్లగడ్డ(సూర్యాపేట):పెన్‌పహాడ్ మండలంలోని ధర్మాపురం గ్రామంలో చేతికందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. విద్యుత్ అధికారులు చర్యతీసుకుని ట్రాన్‌ఫార్మర్‌ను ఎత్తులో బిగించాలని కోరుతున్నారు.

ఫొటో పంపినవారు : నరేష్ , ధర్మాపురం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99128 59928

ఘనంగా 'గట్టు' జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సూర్యాపేట : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎజాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డేగల రమేష్, కొండా రవి, ఎండీ రఫీ, ఎండీ ఇర్ఫాన్, మీసాల ప్రసాద్, బాబు, కిరణ్‌రెడ్డి, నాగిరెడ్డి, శరత్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దొంతిరెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో..



కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతిరెడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దండ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోరెంట్ల సంజీవ, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు మద్ది ఉపేందర్‌రెడ్డి, నాయకులు పాటి మహేందర్‌రెడ్డి, యడవెల్లి రంగారెడ్డి, రెహమాన్, రమేష్, సూర్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

న్యూస్ బాక్స్

పాఠశాలకు బెంచీల బహూకరణ



బెంచీలు పంపిణీ చేస్తున్న వైశ్య ఫెడరేషన్ సభ్యులు

సూర్యాపేట : చివ్వెంల మండల పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వారు రూ.15వేల విలువ చేసే బెంచీలను బహూకరించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మికాంత్ చేతులు మీదుగా బెంచీలను అందజేశారు. వారి సేవలను రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వర్దెల్లి పద్మలీల, పీఈటీ ప్రమీల, ఉపాధ్యాయులు, ఫెడరేషన కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల సమ్మె



కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న ఉద్యోగులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రియరంజన్, కార్యదర్శి లక్ష్మి, రమణ, జ్యోతి, రాణి, అన్నపూర్ణ, సునిత, కవిత, రాజయ్య, గంగాదర్, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను పెంపొందించుకోవాలి

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : విద్యార్థులు శాస్త్ర సాంకేతికతపై అవగాహన పెంపొందించుకోవాలని ఇస్రో శాస్త్రవేత్తలు కె.సుధీర్, ఎం.సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏనుబాముల ఉన్నత పాఠశాలలో నేషనల్ స్పేస్‌వీక్ సందర్భంగా ఉపగ్రహాలు, శాటిలైట్ల తయారీ, వాటి పనివిధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతికతతో వాతావరణంలో మార్పులు తెలుసుకుని రైతులకు తెలియజేయవచ్చన్నారు. శాటిలైట్ల ద్వారానే ఒక ప్రాంతంలో జరిగిన కార్యక్రమాన్ని పలుచోట్ల వీక్షించే అవకాశం ఉంటుందన్నారు. పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు గిరిప్రసాద్, రఘు, విజయలక్ష్మి, విద్యశ్రీ, ప్రకాష్ పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి మెడిటేషన్ శిక్షణ

సూర్యాపేటక్రైం :

పోలీసులు నిరంతరాయంగా విధులు నిర్వహించడంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని శుక్రవారం వారికి మెడిటేషన్ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణకల్యాణ మండపంలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరయ్య విశ్వవిద్యాలయంకు చెందిన ప్రముఖ మెడిటేషన్ నిపుణులు రాజయోగి రూపేష్‌బాయిజీతో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది అనేక ఒత్తిళ్లకు లోనవుతారని, మెడిటేషన్ చేయడం ద్వారా దానిని అధిగమించవచ్చని అనారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, రమణారెడ్డి, సునితామోహన్, సీఐలు మొగిలయ్య, లక్ష్మణ్, నర్సింహారెడ్డి, రజిత, సీనియర్ లాయర్ శశిధర్, ఆర్ఐ విజయ్‌కుమార్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, బ్రహ్మకుమారీస్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సంక్షేమానికి కృషి : ఎస్పీ

పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని, దీనిలో భాగంగా గతంలో సిబ్బంది కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించామని ఎస్పీ పరిమళహన నూతన్ తెలిపారు. సిబ్బంది ఒత్తిడిని తట్టుకుని ఆరోగ్యంగా విధులు నిర్వర్తించాలనే ఉద్దేశంతో ఈనెల 21 నుంచి 23 తేదీ వరకు జిల్లాలో 10 సెంటర్లలో పోలీసు సిబ్బందికి మూడు రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.


అవగాహన కల్పిస్తున్న రాజయోగి

లంబాడ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడిగా బాలునాయక్


నియామకపత్రాన్ని అందజేస్తున్న రాము

చివ్వెంల(సూర్యాపేట) : లంబాడ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడిగా మండల పరిధిలోని ఎర్ర సూర్యాతండాకు చెందిన ధరావత్ బాలు నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నాంపల్లి అగ్రిభవన్‌లో నిర్వహించిన ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో వ్యవస్థాపకుడు కేతావత్ రాము ఆయన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి

మేళ్లచెరువు (హుజూర్‌నగర్) : అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని స్త్రీ ,శిశు మహిళా సంక్షేమ శాఖ రీజినల్ ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి పేర్కొన్నారు. ఆమె శుక్రవారం మేళ్లచెరువు మండల కేంద్రంలోని 4వ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అంగన్‌వాడీ నిర్వాహకులు కేంద్రాల్లో ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు గర్భిణులకు వాటి ప్రముఖ్యతను వివరించాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు. ఆమె వెంట పీడీ మున్నయ్య, సీడీపీఓ కృష్ణకుమారి, వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి, కమలప్రియ, ప్రియాంక ఉషారాణి, శ్రీలత పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న శరణ్యారెడ్డి

కాల్వలో వ్యర్థాలు వేస్తే చర్యలు


నేరేడుచర్ల (హుజూర్‌నగర్) :

నేరేడుచర్ల పట్టణం నుంచి వెళ్లే ఆర్–3 కాలువలోకి వ్యర్థాలు వేస్తే చర్యలు తీసుకుంటామని ఎన్ఎస్పీ డీఈ అమరేందర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన స్థానిక ఎన్ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు ఉపయోగపడే సాగునీటి కాల్వలోకి స్థానికులు, మురుగునీటితో పాటు, సెప్టిక్‌ట్యాంక్ వ్యర్థాలను వదలడంతో పాటు, వ్యాపారులు చెత్తాచదారం వేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నెల 25లోగా కాల్వలోకి వ్యర్థాలు వదిలే పైప్‌లను తొలగించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో సర్పంచ్ సఫావత్ శ్రీను నాయక్, ఎన్ఎస్పీ జేఈ భిక్షం, కార్యదర్శి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నేరేడుచర్లలో మాట్లాడుతున్న ఎన్ఎస్పీ డీఈ అమరేందర్‌రెడ్డి

ఒక కుందేలు.. ఎనిమిది పిల్లలు

అడ్డగూడూరు (తుంగతుర్తి) : ఓ కుందేలు ఎనిమిది పిల్లలకు జన్మనిచ్చిన సంఘటన అడ్డగూడూరు మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు గొనే రామనర్సయ్య తన ఇంట్లో కుందేళ్లను పెంచుతున్నాడు. ఇందులో ఓ కుందేలు శుక్రవారం ఎనిమిది పిల్లలకు జన్మనిచ్చింది. వీటిని గ్రామస్తులు ఆశ్చర్యంగా చూసి వెళ్తున్నారు.


ఎనిమిది పిల్లలతో కుందేలు

ఘనంగా శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్ :

పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు భారీ జన్మదిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కోడి మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ యువ నాయకుడిగా అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని పొందుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గుర్రం వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కస్తాల ముత్తయ్య, యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి మందావెంకటేశ్వర్లు, నాయకులు బాబు రామారావు, మునంగి శ్రీను, గండ శ్రీను, కారింగుల మంగమ్మ, పాతర్లపాటి లక్ష్మి, పేరం నర్సింహ, వల్లపుదాసు నారాయణ, పిల్లి మల్లయ్య, కటారి శ్రీను, పెద్ది శివ, ఆర్.ప్రేమానందం, కుంభం శివ, రాంబాబు,నర్సింహ, మట్టయ్య, వీరబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


హుజూర్‌నగర్ రూరల్ : గోపాలపురంలో..

గోపాలపురంలో..

హుజూర్‌నగర్ రూరల్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని గోపాలపురంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా 'గట్టు' జన్మదిన కేక్‌ను వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వేముల శేఖర్‌రెడ్డి కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జడ రామకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి కుభం శివ, మండల నాయకులు కాల్వ వెంకటేశ్వర్లు, కాల్వ ఉపేందర్, నందిగామ శ్రీను, కాల్వ శ్రీను, కె. వీరబాబు, మొహినుద్దీన్, ప్రేమానందం, నర్సింహారావు, రాంబాబు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప ఆలయంగా మార్చేందుకు కృషి


నేరేడుచర్లలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రాజా

నేరేడుచర్ల : నేరేడుచర్ల విజయదుర్గ ఆలయాన్ని విజయవాడలోని కనకదుర్గాదేవి ఉప ఆలయంగా మారుస్తామని విజయవాడ కనకదుర్గా దేవి కమిటీ సభ్యుడు పెద్దిరెడ్డి రాజా అన్నారు. శుక్రవారం ఆయన నేరేడుచర్ల విజయదుర్గ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడారు. విజయవాడ కనకదుర్గా దేవికి ఆంధ్రాలో 36 ఉప ఆలయాలు ఉన్నాయని తెలంగాణలో కూడా కొన్ని దేవాలయాలను ఉప ఆలయాలుగా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఆయన వెంట విజయదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, కార్యదర్శి కొణతం చిన్న వెంకటరెడ్డి, అకారపు వెంకటేశ్వర్లు, కర్రి వెంకటసూర్యానారాయణరెడ్డి, నాగండ్ల శ్రీధర్, ఇనుపాల పిచ్చిరెడ్డి, వాస్తు కోటేశ్వరరావు, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, నాగేశ్వరరావు, కందిబండ పద్మనాభం తదితరులు ఉన్నారు.

ఉన్నత విద్యను అభ్యసించాలి

పెన్‌పహాడ్(సూర్యాపేట) : విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని ట్రైనీ కలెక్టర్ ఉదయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి బోధన పద్ధతులను విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మౌలిక వసతులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాదాబైనామాల పురోగతిపై సమీక్ష


సమీక్ష నిర్వహిస్తున్న జేసీ సంజీవరెడ్డి

హుజూర్‌నగర్ : సాదాబైనామాల పురోగతిపై పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా హుజూర్‌నగర్, మఠంపల్లి మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో సాదా బైనామాల దరఖాస్తులు, 13బీ ఫారాల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1.10,000 సాదా బైనామాల దరఖాస్తులు రాగా వాటిలో 56 వేల దరఖాస్తులు అర్హత ఉండడంతో సదరు లబ్ధిదారులకు 13 బీ ఫారాలను పంపిణీ చేశామన్నారు. మిగిలిన 54 వేల దరఖాస్తులను కూడా మరోకామారు పరిశీలించి కొన్ని దరఖాస్తుల సాధ్యాసాధ్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వ్యవసాయ భూముల రెవెన్యూ రికార్డులన్నింటిని కూడా పరిశీలించి వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నామన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, పేర్లు, పట్టాదారుపాస్ పుస్తకాలు, రికార్డుల్లో సక్రమంగా ఉన్నాయో లేవోసరి చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ భిక్షానాయక్, తహసీల్దార్లు చంద్రశేఖర్, యాదగిరి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు ఎంఆర్ టీకా వేయించాలి

నడిగూడెం : తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు ఎంఆర్ టీకా వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తండు మురళీమోహన్ కోరారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన అనంతరం ఆస్పత్రిని పరిశీలించారు. ఆ తర్వాత విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 2,64,439 మందిని గుర్తించామని, తొలిరోజు 26,439 మందికి టీకాలు వేశామని వెల్లడించారు. జిల్లాలో ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాలు పెరిగాయన్నారు. అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులున్నాయని తెలిపారు. ఆయన వెంట జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి కోటాచలం, స్థానిక వైద్యాధికారి డాక్టర్ శ్రీరాముల సంజయ్ కుమార్, కాపుగల్లు వైద్యాధికారి, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ నెమ్మాది కళ్యాణచక్రవర్తి, డాక్టర్ అలీమ్, సల్వ శ్రీను, యాతాకుల మధు, తదితరులు ఉన్నారు.


నడిగూడెంలో మొక్క నాటుతున్న మురళీమోహన్

'పది'లో ఉత్తీర్ణతశాతం పెంచేందుకు కృషి చేయాలి


పాఠశాలలో మొక్క నాటుతున్న డీఈఓ

సూర్యాపేటరూరల్ : పదో తరగతిలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటనర్సమ్మ ఆదేశించారు. పదవతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకుగాను శుక్రవారం సూర్యాపేట మండలంలోని పిల్లలమర్రి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ యాజమాన్యంతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. గత సంవత్సరం పిల్లలమర్రి ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా ఉందని, ఈ సారి ఫలితాలు పెంచేందుకు ఉపాధ్యాయులు మెరుగైన బోధన చేయాలన్నారు. ఉపాధ్యాయుల్లో మార్పురావాలని లేకుంటే ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో గ్రీన్ డేలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి అదనపు వ్యక్తిగత కార్యదర్శి డీఎస్వీ శర్మ, ఎంపీడీఓ నాగిరెడ్డి, సర్పంచ్ సోమగాని లింగస్వామిగౌడ్, ఎంపీటీసీ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఎంఈఓ గ్లోరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ మాదిగ దండోరా జిల్లా ఇన్‌చార్జిగా వెంకన్న


వగ్గు వెంకన్న మాదిగ

భానుపురి(సూర్యాపేట) : తెలంగాణ మాదిగ దండోరా(టీఎండీ) సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జిగా వగ్గు వెంకన్న మాదిగను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి దళితరత్న కొమ్మగల్ల మో జెస్ మాదిగ శుక్రవారం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వగ్గు వెంకన్న మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. తనను నియమించి మోజెస్ మాదిగ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయతో పాటు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌వీఎస్‌పీ జిల్లా కన్వీనర్‌గా సందీప్


బంటు సందీప్

సూర్యాపేటటౌన్ : రాష్ట్రీయ విద్యార్థిసేన పరిషత్ జిల్లా కన్వీనర్‌గా బంటు సందీప్ శుక్రవారం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన సంఘాన్ని బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

నెల్వలపల్లిలో 'స్వచ్ఛ'ందంగా..




నెల్వలపల్లిలో ఓ ఇంటిలో నిర్మించుకున్న మరుగుదొడ్డి

ఆదర్శ గ్రామ అవార్డును అందుకుంటున్న సర్పంచ్ నాగభూషణం (ఫైల్)

చింతపల్లి (దేవరకొండ)

చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో సుమారు 1,800 మంది జనాభా ఉంది. 1,111 మంది ఓటర్లు ఉన్నారు. ఈ పల్లెలో 484 ఇళ్లు ఉండగా ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉంది. గ్రామజ్యోతి కార్యక్రమంలో భాగంగా 2015 ఆగస్టు 21న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకొని ఆ గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలిపారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణంలో భాగంగా స్వచ్ఛభారత్ కింద 257 మరుగుదొడ్లు నిర్మించుకోగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 60 మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ.12వేలు అందించింది.

ప్రజల్లో చైతన్యం..

మరుగుదొడ్ల ఆవశ్యకతపై స్వయంగా మంత్రి గ్రామానికి వచ్చి వివరించడంతో ప్రజల్లో చైతన్యం వచ్చింది. మంత్రి గ్రామానికి రాకముందు గ్రామంలో పదుల సంఖ్యలో మరుగుదొడ్లు ఉండేవి. మంత్రి పర్యటన అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల్లో మార్పు తీసుకొచ్చేందుకు సమన్వయంతో కృషి చేశారు. బిల్లుల కోసం ఎదురు చూడకుండా స్వచ్ఛందంగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. గ్రామంలో 167 మంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి మరుగుదొడ్లను నిర్మించుకోవడం గమనార్హం. మరుగుదొడ్ల నిర్మాణంలో నెల్వలపల్లి పరిసర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

ఆదర్శ గ్రామంగా ఎంపిక కావడం సంతోషంగా ఉంది..



గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం సంతోషంగా ఉంది. గ్రామంలో స్వచ్ఛ భారత్ కింద, ఎన్ఆర్ఈజీఎస్ పథకాల కింద ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునేలా అవగాహన కల్పించాం. గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి.

- అంగిరేకుల నాగభూషణం, సర్పంచ్, నెల్వలపల్లి


బ్రాహ్మణవెల్లెంల గ్రామ వ్యూ

ఆదర్శ ప

నల్లగొండ జిల్లాలో ఆరు గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం

ఉత్తమ పంచాయతీలు

నల్లగొండ రూరల్ :

నల్లగొండ మండలంలోని దోనకల్లు, ఎస్పీ ఎన్.ప్రకాశ్‌రెడ్డి దత్తత గ్రామం గుండ్లపల్లి ఆదర్శ గ్రామాలుగా ఎంపికయ్యాయి. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నుంచి రూ.12 వేలు అందజేస్తుండడంతో రెండు గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది. దీనికి తోడు ప్రజాప్రతినిధులు, అధికారులు బహిరంగ మలమూత్ర విజర్జినపై ప్రజల్లో అవగాహన కల్పించారు. దోనకల్లు గ్రామంలో 453 ఇండ్లకు గాను వంద శాతం, గుండ్లపల్లి గ్రామంలో 418 ఇండ్లకు గాను పూర్తిస్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది. మరుగుదొడ్డి ఆవశ్యకత, అపరిశుభ్రత వల్ల కలిగే వ్యాధులపై అవగాహన కల్పించారు. నల్లగొండ రూరల్ ఎస్సైగా పనిచేసిన ధనంజయ్య ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించేలా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు.


దోనకల్లులో ఓ ఇంటిలో నిర్మించిన మరుగుదొడ్డి



గుండ్లపల్లి పంచాయతీ కార్యాలయం

ప్రజల సహకారంతోనే..



ప్రజల సహకారంతోనే ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించాం. గతంలో గ్రామ సర్పంచ్‌గా ఉన్నప్పుడే 50శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకున్నాం. ఉపాధి హామీ పథకం నుంచి నిధులు ఇస్తుండడంతో లబ్ధిదారులపై భారం తగ్గింది.

-అయ్యాడపు ప్రకాశ్‌రెడ్డి, సర్పంచ్, దోనకల్లు

ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాం..



అవగాహన సమావేశాలతోనే గ్రామస్తులు మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. గ్రామ మహిళా సంఘాలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాం. ఎస్పీ గ్రామాన్ని దత్తత తీసుకోవడంతో నిర్మాణాలు పూర్తయ్యాయి.

- పనస శంకర్‌గౌడ్, సర్పంచ్, గుండ్లపల్లి

స్వచ్ఛ నార్కట్‌పల్లి దిశగా..

నార్కట్‌పల్లి (నకిరేకల్) : నార్కట్‌పల్లి మండలం వంద శాతం బహిరంగ మలమూత్ర విసర్జిత రహిత ప్రాంతంగా గుర్తింపు పొందేందుకు కృషి చేస్తోంది. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పల్లెలకు ప్రత్యేక నిధులు కేటాయించారు. అందులో భాగంగా నార్కట్‌పల్లి మండలంలో 19 గ్రామ పంచాయతీలలో ప్రస్తుతం 8 గ్రామ పంచాయతీలు 100శాతం మరుగుదొడ్లు నిర్మించుకుని శుభ్రతకు మారుపేరుగా నిలుస్తుండడం గమనార్హం.

ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక

- ఇటీవల నక్కలపల్లి, శాపల్లి, బ్రాహ్మణవెల్లెంల గ్రామపంచాయతీల్లో 100శాతం మరుగుదొడ్లు పూర్తి చేసుకున్నాయి. ఆగస్టు 15 సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.
- నక్కలపల్లి గ్రామంలో 279 గృహాలు ఉండగా గతేడాది నాటికి 126 గృహాల్లో మరుగుదొడ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సంవత్సరం 153 గృహాల్లో నిర్మించుకున్నారు.
- శాపల్లి గ్రామంలో 213 ఇళ్లు ఉండగా గతేడాది 137 నిర్మాణాలు పూర్తి చేసుకోగా, ఈ ఏడాది 76 పూర్తి చేసుకున్నాయి.
- బి.వెల్లంల గ్రామంలో 391 గృహాలు ఉండగా గతేడాది 249 పూర్తి కాగా, ఈ ఏడాది 152 పూర్తి చేసుకుని బహిరంగ మలమూత్ర విజర్జిత రహిత గ్రామాలుగా పేరుపొందాయి.


బి.వెల్లెంలలో మరుగుదొడ్డిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు (ఫైల్)

గతంలో ఐదు పంచాయతీలు..

అదేవిధంగా మండలంలోని చెర్వుగట్టు, ఎం.ఎడవల్లి, పల్లెపహాడ్, చిన్ననారాయణపురం గ్రామాలు 100 శాతం మరుగుదొడ్లు నిర్మించుకుని 2017 జనవరి 26న ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రశంస పత్రాలను అందుకున్నారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాటికి చౌడంపల్లి గ్రామపంచాయతీ 100శాతం పూర్తి చేసుకుని గ్రామ సర్పంచ్ ప్రశంసపత్రాన్ని అందుకోవడం గమనార్హం.

ప్రజల్లో చైతన్యం..

వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఇంట్లో ప్రజలు నిర్మించుకునేందుకు స్థానిక ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీడీఓ గుర్రం సురేష్ ప్రత్యేక శ్రద్ధ కనబరా యంలో ప్రత్యేక సమావేశాలు ఏరా గ్రామస్థాయి అధికారులకు అవగా ప్రత్యేకంగా గ్రామసభలు, ఇంటింట డంతో 100శాతం మరుగుదొడ్లు పు


నక్కలప మరుగు

శాపెల్లిలో కల్పిస్తు



బహిరంగ మలమూత్ర విసర్జన రహితంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ప్రచారాలు.. అందించిన ప్రోత్సాహాన్ని ఆ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకుని మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారు. ఆరుబయట మలమూత్ర విసర్జితానికి స్వస్తి పలికి తోటి గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. నల్లగొండ జిల్లాలోని నార్కట్‌పల్లి మండలం శాపెల్లి, నక్కలపల్లి, బ్రాహ్మణవెల్లెంల, చింతపల్లి మండలం నెల్వలపల్లి, నల్లగొండ మండలం గుండ్లపల్లి, దోనకల్ గ్రామాలు వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని జిల్లాలోనే ఆదర్శ గ్రామాలుగా నిలిచాయి. ఆగస్టు 15న కలెక్టర్ చేతుల మీదుగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు అవార్డులు అందుకున్నారు. ఈ స్వచ్ఛ గ్రామాలపై 'సాక్షి' ప్రత్యేక కథనాలు

- **బహిరంగ మలమూత్ర విసర్జిత రహిత గ్రామాలే లక్ష్యంగా మరుగుదొడ్ల నిర్మాణం**
- **ఆగస్టు 15న అవార్డు అందుకున్న ఆయా గ్రామాల సర్పంచ్‌లు**

...పల్లెలు

సాక్షి ఫోకస్



...పల్లిలో నిర్మించిన ...దొడ్డి



...లో ప్రజలకు అవగాహన ...న్న ఎంపీడీఓ (ఫైల్)

...చ్చారు. మండల పరిషత్ కార్యాల...ప్పటు చేసి ప్రజాప్రతినిధులు, ...హన కల్పించారు. ప్రతి గ్రామంలో ...కి వెళ్లి ప్రజలను చైతన్యం చేయ...ార్తయ్యాయి.

ప్రజలను చైతన్యం చేశాం..



ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీడీఓ గుర్రం సురేష్ ప్రోత్సాహంతో గ్రామస్తులను చైతన్యపరిచాం. లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, సిమెంట్ అందించడంతో వ్యక్తిగత మరుగుదొడ్లు 100శాతం పూర్తి చేయగలిగాం. ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రపరుస్తున్నాం.

- సిద్ధగోని స్వామి, సర్పంచ్, శాపెల్లి

ప్రభుత్వ నిధులు ఉపయోగించుకున్నాం..



అటవీ శాఖ అభివృద్ధి కమిటీ చైర్మన్, గ్రామ నాయకుడు బండా నరేందర్‌రెడ్డి సహకారంతో ప్రజలను చైతన్యం చేస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చే రూ.12వేలతో పాటు, ఇంటి యజమాని రూ.3వేలు కలుపుకుని ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. మేము వ్యక్తిగతంగా రూ.1లక్ష వరకు ఖర్చు చేశాం.

- ఈద మాధవి, సర్పంచ్, నక్కలపల్లి

వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం



గ్రామంలో పరిశుభ్రత పాటించేందుకు గ్రామస్తులను చైతన్యం చేశాం. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బ్రదర్‌లు ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలు చైతన్యవంతులను చేశారు. దీంతో 100శాతం మరుగుదొడ్లు పూర్తి చేశాం.

- చిరుమర్తి సునీత, సర్పంచ్, బివెల్లెంల

భళారే వి'చిత్రం'



నింగీ నేల నాదే : నల్లగొండ పరిధిలోని పానగల్లు వల్లభారావు చెరువులో ఆకాశ ప్రతిబింబం

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

మనల్ని మనలా చూసేది.. చూపించేది.. ఫొటో. ఎంతో విలువైన రూపాలను ఇప్పటికి, ఎప్పటికీ నిలిపి ఉంచేది ఫొటో మాత్రమే.. కొన్ని వేల పదాల భావాన్ని ఒక ఫొటోతో వివరించవచ్చు. అదీ ఫొటో గొప్పతనం. శనివారం ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా స్పెషల్ ఫొటోలు.

- కంది భజరంగ్‌ప్రసాద్, యాకయ్య, సాక్షి ఫొటోగ్రాఫర్లు, నల్లగొండ, సూర్యాపేట



సప్తవర్ణ శోభితం : నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్‌లో..



అలలు కావివి.. : నల్లగొండలోని ఆకాశంలో మబ్బులు..



పడమర కొండల్లో .. : నల్లగొండలో అస్తమిస్తున్న సూరీడు



ఎండల్లో హాయ్..హాయ్.. : పానగల్ కోనేరులో విద్యార్థుల ఈత



తొలిమంచు వేళలో.. : సూర్యాపేటలో సాలీడు గూడు..



మమతల తల్లి : బిడ్డకు పాలిస్తున్న వానరం

పత్తాలేని ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు

- ఆర్టీసీ బస్సుల్లో ప్రథమ చికిత్స కిట్‌లు కరువు
- ప్రమాదాలు చోటు చేసుకుంటే అంతే సంగతులు
- పట్టించుకోని అధికారులు

భువనగిరి:

ఆర్టీసీ బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు పత్తాలేకుండా పోతున్నాయి. కొన్ని బస్సుల్లో బాక్సులు ఉన్నా అందులో ప్రథమ చికిత్స కిట్‌లు ఉండడం లేదు. దీంతో ప్రమాదం జరిగినప్పుడు ఆస్పత్రికి వెళ్లే వరకు బాధితులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిందే. నిబంధనల ప్రకారం ప్రతి ఆర్టీసీ బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్సును ఏర్పాటు చేయాలి. అందులో ఆకస్మికంగా ప్రమాదం జరిగినప్పుడు అక్కడే ప్రథమ చికిత్స చేసేందుకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి. కానీ ఏ బస్సులో అలాంటి పరిస్థితి లేదు. కొన్ని బస్సుల్లో బాక్సులు ఉన్నా అవి అలంకారప్రాయంగా ఉన్నాయి. మరికొన్ని బస్సుల్లో బాక్స్‌లు కూడా లేవు. ఇప్పటికే పలు సంఘటనలు జరుగుతున్నా అధికారుల మాత్రం బస్సుల్లో ఫస్ట్ ఎయిడెడ్ బాక్స్‌లను ఏర్పాటు చేయడం లేదు.

ఉమ్మడి జిల్లాలో 760 బస్సులు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 7 బస్ డిపోలు ఉన్నాయి. ఇందులో యాదగిరిగుట్ట, నల్లగొండ, నార్కట్‌పల్లి, కోదాడ, సూర్యాపేట, దేవరకొండ, మిర్యాలగూడలు ఉన్నాయి. వీటిల్లో 760 బస్సులు ఉన్నాయి. నిత్యం ఈ బస్సులు ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. వీటిల్లో ఫస్ట్ ఎయిడెడ్ బాక్సులు లేవు.

ప్రమాద సంఘటనలు:

- ఈ నెల 6వ తేదీన వలిగొండ మండలం నాతాళ్లగూడెం గ్రామ సమీపంలో రెండు బస్సులు ఢీకొన్న సంఘటనలో పది మందికి గాయాలయ్యాయి.
- 16వ తేదీన నార్కట్‌పల్లి వద్ద ఆగి ఉన్న లారీని బస్సు ఢీ కొట్టింది. ఈఘటనలో దీంతో బస్సులో ఉన్న కొంత మందికి గాయాల్యయాయి.
- గత నెలలో సూర్యాపేట జిల్లా పరిధిలో ఆగి ఉన్న లారీని బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రయాణికులకు గాయలయ్యాయి.



బాక్సులో ఇతర వస్తువులు
బస్సులో లేని ఫస్ట్ ఎయిడ్ బాక్సు

అన్ని బస్సుల్లో ఏర్పాటుకు చర్యలు

అన్ని బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. విడతల వారీగా డిపోలలోని ప్రతి బస్సులో ప్రథమ చికిత్స కోసం అవసరమైన మందులు ఉన్న బాక్స్‌లను ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం ఎన్ని బస్సుల్లో బాక్సులు ఉన్నాయో గుర్తించి అవసరమైన వాటిలో ఏర్పాటు చేస్తాం. **- విజయ్‌కుమార్, ఆర్‌ఎం**



వధూవరులను ఆశీర్వదించిన సీఎం కేసీఆర్

అడ్డగూడూరు(తుంగతుర్తి) : రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ కుమారుడి వివాహ మహోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ వివాహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మంత్రులు జగదీశ్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : మహిళలు స్వశక్తితో ఎదగాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని యాక్షన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గతంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆలంపల్లి నర్సింహ, వైస్ ఎంపీపీ వేణుదర్‌రెడ్డి, శిరందాసు కృష్ణయ్య, చీదెళ్ల గోపి, పొన్నెబోయిన సైదులు, జావిద్ ముఫ్తి, బొడ్డుపల్లి కృష్ణ, బాబా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదినం


కేక్ కట్‌చేస్తున్న ఇరుగు సునీల్‌కుమార్

కట్టంగూర్(నకిరేకల్) : వైఎస్సార్ సీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కట్టంగూర్‌లో ఆపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇరుగు సునీల్‌కుమార్ కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో వైఎస్సార్ కాంగ్రెస్ బలోపేతం అవడం ఖాయమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి తెలంగాణ వైఎస్సార్ సీపీ బలోపేతం చేసేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పోగుల నర్సింహగౌడ్, జలేందర్, మండల అధ్యక్షుడు మరెడ్డి జానకిరాంరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు పొడిచేటి హరి, శిగ శ్రీను, యరకల భిక్షపతి, హనుమంతు, చక్రపాణి, స్వామి, శంకర్, లింగస్వామి, రాము, లింగరాజు ఉన్నారు.

రాష్ట్రంలో కుటుంబ పాలన

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

తాళ్లగడ్డ(సూర్యాపేట): రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతోందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శాంతియుతమైన వాతావరణంలో యువజన కాంగ్రెస్ నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేసే కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న వారిని ఎలాంటి సమాచారం లేకుండా పోలీసులు అసభ్యకరంగా ప్రవర్తించి అరెస్టు చేయడం సరికాదన్నారు. ఏ తప్పుడు పనిచేయని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఎందుకు అరెస్టు చేశారో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. శాంతియుతమైన వాతావరణంలో జాతీయ జెండా ఎగురవేయడానికి వెళ్తున్న నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసిన విషయాన్ని తెలుసుకున్న తను గాంధేయ మార్గంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసనకు దిగినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ షాహినా భేగంను అడ్డుకొని పోలీస్ స్టేషన్‌లో నిర్భంధించడం హేయమైన చర్యన్నారు. ఈ ఘటనను సూర్యాపేట జిల్లా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. 1994లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో అసెంబ్లీలో తానే గొంతెత్తినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా సోనియా గాంధీచే మెప్పించామన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలను పోలీసులతో అణచివేయాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ మాటలు నమ్మ పరిస్థితిలో ప్రజలు లేరని తేల్చి చెప్పారు. ఈ ఘటనపై రాష్ట్ర గవర్నర్, హైకోర్టు, మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తామన్నారు. సమావేశంలో కొప్పుల వేణారెడ్డి, బైరు వెంకన్న గౌడ్, గోపగాని వెంకటనారాయణగౌడ్, షేక్ జహీర్, ఈద ప్రవీణ్, అయూబ్‌ఖాన్, అబ్దుల్ రహీం, వేములపల్లి వాసుదేవరావు, చెంచల శ్రీను, వేణుగోపాల్, భాషా, అమ్జద్‌అలీ, చిలుముల సునిల్‌రెడ్డి, సురేష్‌రావు, ప్రేమ్, బంటు చొక్కయ్యగౌడ్, వాసు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి : ఆచారి


సమావేశంలో మాట్లాడుతున్న ఆచారి

డిండి(దేవరకొండ) : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశత్వాన్ని వ్యతిరేకించిన మహనీయుల జీవిత చరిత్రను తెలంగాణ ప్రజలకు తెలియజేసేవిధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణలో జరిగే కేంద్ర హోంశాఖా మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్‌గా ఎన్నికైన చెనమోని రాములును సన్మానించారు. ఆయన వెంట పార్టీ దేవరకొండ ఇన్‌చార్జి కళ్యాణ్‌నాయక్, మండలాధ్యక్షుడు ఏటి కృష్ణ, బాబా, నరేందర్, జైపాల్, రాంరెడ్డి, అశోక్, సుధాకర్, ద్రోణాచారి తదితరులున్నారు.

మూడుసార్లు ఎమ్మెల్యే అయినా.. ఆటోలోనే ప్రయాణం

రామన్నపేట శాసన సభ్యుడిగా గుర్రం యాదగిరిరెడ్డి (సీపీఐ) మూడు సార్లు గెలుపొందారు. వృద్ధాప్యం మీద పడినా ఇప్పటికీ ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. ఆయనకు ఇప్పటి వరకు సొంత వాహనం అంటూ లేదు. ఎక్కడికెళ్లినా ఆటోల్లోనో..ఆర్టీసీ బస్సుల్లోనో ప్రయాణిస్తుంటారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి ఇలా ఆటోలో ప్రయాణిస్తుండగా 'సాక్షి' క్లిక్ మనిపించింది.

- ఆత్మకూరు(ఎం)(ఆలేరు)


ఆటోలో ప్రయాణిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి


ఆటో ఎక్కుతున్న మాజీ ఎమ్మెల్యే

నేరాల నియంత్రణకు చర్యలు

- రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్
- చౌటుప్పల్‌లో సీసీ కెమెరాలు ప్రారంభం
- కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ కర్నె, ఎమ్మెల్యే కూసుకుంట్ల
- సహకరించిన దాతలను సన్మానించిన కమిషనర్




మాట్లాడుతున్న సీపీ మహేష్‌భగవత్, హెల్మెట్లను పంపిణీ చేస్తున్న సీపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు

చౌటుప్పల్(మునుగోడు) :

తెలంగాణలో నేరాలు, ఘోరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ ఎం. భగవత్ అన్నారు. చౌటుప్పల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 50 సీసీ కెమెరాలను శుక్రవారం స్థానిక గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. కెమెరాల పనితీరును స్క్రీన్‌పై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రాష్ట్రం ఏర్పడిన మూడేళ్ల కాలంలో పోలీసులు ఎంతగానో పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఆ చర్యల ఫలితంగానే ప్రస్తుతం మహిళలు నిర్భయంగా రోడ్లపై తిరుగుతున్నారన్నారు. మహిళల భద్రత విషయంలో మన రాష్ట్రం దేశ స్థాయిలో రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. తాము యూనిఫాంలు వేసుకున్న ప్రజలమని, ప్రజలంతా యూనిఫాం లేని పోలీసులన్నారు. ప్రతి పౌరుడు నేరాల అదుపునకు తమ వంతుగా సహకారం అందించాలని సూచించారు. కేసులను తొందరగా ఛేదించేందుకు సీసీకెమెరాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రతి గ్రామంలో కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందుకు స్థానిక వనరులను వినియోగించుకోవాలని తెలిపారు. కెమెరాల ఏర్పాటుతో గ్రామాలలో చోటు చేసుకుంటున్న అనవసరపు కేసులు పూర్తిగా తగ్గుతాయన్నారు. నిత్య ప్రమాదాలకు నిలయమైన ఈ జాతీయ రహదారిపై అత్యాధునికంగా పని చేసే కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

18వేల పోలీస్ ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్

రాష్ట్రంలో 18వేల పోలీస్ ఉద్యోగాల నియామకాలకు త్వరలో నోటిఫికేషన్ రానుందని, ఇందులో 33శాతం మహిళలకు కేటాయిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని, ఈ అవకాశాలన్ని మహిళలు వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా తక్షణమే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. 100 నంబరుకు గానీ, 9490617111 వాట్సాప్ నంబరునుగానీ సంప్రదించాలన్నారు. ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్‌లో సీసీ కెమెరాల అవసరం ఎంతో ఉందన్నారు. అందులో భాగంగా తాను నిధులు కేటాయించానన్నారు. గతంలో సంతల్లో, దుకాణ సముదాయాల వద్ద దొంగలున్నారు జాగ్రత్త అనే బోర్డులు ఉండేవని, ప్రస్తుతం కెమెరాలున్నాయి జాగ్రత్త అనే బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కమిషనరేట్ పరిధిలోకి వచ్చాక ఎన్నో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

నేరాలు తగ్గితేనే అభివృద్ధి : ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

సీసీకెమెరాలు సత్యదేవుని మాదిరిగా పనిచేస్తాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నేరాలు చేసే వ్యక్తులు ఇక నుంచి అబద్దాలు చెబితే కుదరదన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా ఫ్రెండ్లీ పోలీసులు, ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్న నినాదానికి 100శాతం న్యాయం జరుగుతుందని తెలిపారు. నేరాలు తగ్గితే శాంతి నెలకొని ఆ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందన్నారు. మరో 6 గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన 5లక్షల రూపాయలను తన కోటా నిధుల నుంచి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్‌లకు సీపీ హెల్మెట్‌లను అందజేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను సత్కరించారు. ఏసీపీ ఎం.స్నేహిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీ పాలకుర్తి యాదగిరి, ఆర్డీఓ ఎస్.సూరజ్‌కుమార్, ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, తహసీల్దార్ షేక్ అహ్మద్, సీఐ నవీన్‌కుమార్, ఎస్‌ఐ చిల్లా సాయిలు, సర్పంచ్‌లు బొంగు లావణ్య, ఎం.దయాకరాచారి, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యుటీషియన్ శిక్షణతో మహిళలకు ఉపాధి



సర్టిఫికెట్లు అందజేస్తున్న జిల్లా షీ టీం అధికారి, సీఐ అనురాధ

నల్లగొండ క్రైం : బ్యుటీషియన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని జిల్లా షీ టీం అధికారి, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ అనురాధ అన్నారు.'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించిన బ్యుటీషియన్ కోర్సు శిక్షణ పూర్తి చేసుకున్నవారికి శుక్రవారం ఆమె సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. బ్యుటీషియన్ కోర్సు నేర్చుకున్నవారు స్వయం ఉపాధి పొందాలన్నారు. సాక్షి పత్రిక ఆధ్వర్యంలో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్గించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. శిక్షణ ఇచ్చిన అను బ్యుటీషియన్ నిర్వాహకురాలు అనితా నాగేంద్రచారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాక్షి బ్రాంచ్ మేనేజర్ రుక్మాధర్, సీనియర్ యాడ్ ఆఫీసర్ మద్దికుంట్ల వెంకట్ రెడ్డి , ఫొటో జర్నలిస్టు కంది భజరంగ్ ప్రసాద్, జర్నలిస్టు కుంభం వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరి క్షేత్రాల్లో వ్యవసాయ డిగ్రీ విద్యార్థినులు



వరిపొలంలో నాటు వేస్తున్న వ్యవసాయ విద్యార్థినులు

గరిడేపల్లి(హుజూర్‌నగర్) : వ్యవసాయ డిగ్రీ కోర్సు చేస్తున్న విద్యార్థినులు వరి క్షేత్రాలను సందర్శించి స్వయంగా నాటు వేసినట్లు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమ టీంలీడర్ యాషస్వి, విద్యార్థినులు పావని, మహిమా జ్యోతి, అనూషలు తెలిపారు. శుక్రవారం పొనుగోడు గ్రామంలో గల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి వరినాట్లు వేసి రైతులతో చర్చించినట్లు తెలిపారు. భూసారాన్ని బట్టి రసాయనిక ఎరువుల మోతాదును నిర్ణయించుకొని నత్రజని, భాస్వరం, పొటాష్, జింక్ నిచ్చే ఎరువులను సమతుల్యంగా వాడాలని తెలిపారు. నత్రజనిని మూడు సమభాగాలుగా చేసుకొని, నాటుకు ముందు దమ్ములోను, దుబ్బుచేసే దశలోను, అంకురం దశలోను, బురద పదునులో మాత్రమే సమానంగా వెదజల్లి 36–48 గంటల తర్వాత పలుచగా నీరు పెట్టాలని సూచించారు. నీరు తీసేటప్పుడు మొక్కలు లేతాకు పచ్చిగా ఉండాలని నాలుగు నుంచి ఆరుఆకులున్న నారును ఉపయోగించాలన్నారు. ముదురు నారును నాటితే దిగుబడి తగ్గుతుందని, నాటును పైపైన నాటితే పిలకలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. ఖరీఫ్‌లో చ. మీ.కు 33 కుదుర్లు ఉండేలా నాటుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు కూలీలకు వరినాటు విధానంలో మెళకువలను తెలియజేస్తూ నాటి చూపించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సైదయ్యలతో పాటు లయోలా కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆర్పీ కేసులో ఒకరి అరెస్ట్

మునుగోడు : ఆర్పీ (రేడియేషన్ పవర్) పేరిట అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేసిన కేసులో పోలీసులు ఒకరి అరెస్ట్ చేశారు. శుక్రవారం నల్లగొండ డీఎస్పీ సుధాకర్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలు వెల్లడించారు. మల్లేపల్లికి చెందిన పర్వాన్ మహ్మద్ ఖాన్ అలియాస్ ప్రిన్స్ ఆర్పీ దాందాలో పాత్రధారుడిగా వ్యవహరించాడని తెలిపారు. ఇతడు జిల్లా వ్యాప్తంగా పలువురి వద్ద దందా పేరిట రూ. 35 లక్షలు వసూలు చేశాడని తెలిపారు. ఇందులో రూ.17.50 లక్షలను ఈ కేసులో సూత్రధారి, తన సోదరుడైన సాదూకి ఇచ్చాడని తెలిపారు. మిగిలిన మొత్తాన్ని కుటుంబ సభ్యుల పేరిట ఇళ్ల స్థలాలు కొనుగోలు చేశాడని తెలిపారు. నిందితుడి వద్ద నాలుగు బంగారు ఉంగరాలు. మంగళసూత్రం, నక్లెస్‌తో పాటు సుమారు రూ. 3 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి సాదూ ఇంకా పరారీలోనే ఉన్నాడని, అతడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్టు డీఎస్పీ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్టు ఆయన తెలిపారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు



సామూహిక వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

మఠంపల్లి(హుజూర్‌నగర్) : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నాలుగో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలను వైభవంగా నిర్వహించారు. సుమారు 60 జంటలు వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొనగా హుజూర్‌నగర్‌కు చెందిన బూర్ల లక్ష్మీనారాయణ, త్రిపురమల్ల అంజయ్య, మేళ్లచెరువు శంకర్‌రావు దంపతులు ఉచితంగా పూజా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, ఈఓ, తహసీల్దార్ యాదగిరి, కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, పీవీ.నర్సింహాచార్యులు, ఎంవీ.లక్ష్మీనర్సింహమూర్తి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి, శంభిరెడ్డి, శ్రీనివాసరావుపాల్గొన్నారు.

ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మాడుగులపల్లి(నల్లగొండ) : మండల పరిధిలోని కల్వలపాలెం పాలేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను శుక్రవారం ఉదయం పట్టుకున్నారు. యజమానులపై కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎస్‌ఐ సురేష్ గౌడ్ తెలిపారు.

వ్యవసాయ క్షేత్రం సందర్శన



కనగల్ : వ్యవసాయ క్షేత్రంలోని పంటల సాగును పరిశీలిస్తున్న రైతులు

కనగల్(నల్లగొండ) : వినూత్న పద్ధతుల్లో సాగు చేస్తున్న నల్లగొండ జిల్లా కనగల్ మండలం బుడమర్లపల్లికి చెందిన కోయ సుధీర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైతులు సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ పద్ధతిలో భాగంగా మూడు ఎకరాల్లో సాగు చేస్తున్న పుచ్చ, మిర్చి, టమాట పంటలను పరిశీలించారు. నాబార్డు ఆర్థిక సాయంతో జయశంకర్ జిల్లాలోని కాటారం మండలం పరిసర గ్రామాల నుంచి వచ్చిన 50 మందిలో మహిళా రైతులు సైతం ఉన్నారు. అధునాతన పద్ధతులతో చేస్తున్న సాగు విధానంపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రంలోని సాగు పద్ధతులను తమ ప్రాంతంలోనూ పంటలను సాగులో అనుసరిస్తామని రైతులు పేర్కొన్నారు. ఫాం ఫార్మర్ ఫ్యూచర్ సంస్థ వ్యవస్థాపకుడు రూపని రమేశ్ సలహాలతో సాగు చేస్తున్నట్లు సుధీర్‌రెడ్డి రైతులకు వివరించారు. యాజమాన్య పద్ధతులను అవలంబించి ఒక రోజుకు పంట మొత్తానికి 15వేల లీటర్ల నీరు అవసరమైతే మూడు దఫాలుగా అందిస్తున్నట్లు తెలిపారు. మల్చింగ్, డ్రిప్ విధానంలో రోజుకు అవసరమయ్యే ఎరువులను ఒక్కసారి కాకుండా రెండు దఫాలుగా ఇస్తున్నందున నీరు, ఎరువుల పోషకాలను మొక్కలు పూర్తిస్థాయిలో తీసుకుంటాయన్నారు. దీంతో మొక్క వేరు వ్యవస్థ బలంగా వృద్ధి చెంది ఏపుగా పెరగడంతో దిగుబడి అధికంగా వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పుచ్చ సాగులో అంతర పంటగా టమాట, మిర్చి సాగు చేస్తున్నట్లు వివరించారు. పుచ్చ దిగుబడి తగ్గగానే టమాట, మిరప చేతికొస్తుందన్నారు. గత సంవత్సరం మూడు ఎకరాల్లో పుచ్చసాగు చేసి 120 టన్నుల పుచ్చ దిగుబడి సాధించినట్లు తెలిపారు. రెండు నెలల పంటకాలంలో అన్ని ఖర్చులు పోను రూ. 3 లక్షల నికర ఆదాయం పొందినట్లు పేర్కొన్నారు. అందరికి భిన్నంగా పుచ్చను విత్తులు కాకుండా మొక్కలను నాటానన్నారు. దీంతో 65 రోజులకు చేతికొచ్చే పుచ్చ 45 రోజులకు వస్తుందన్నారు. 20 రోజుల ముందే పంట దిగుబడి రావడంతోపాటు నీటి వినియోగం తగ్గుతుందని రైతు వివరించారు. కాగా వ్యవసాయ క్షేత్రం సందర్శనకు జిల్లా కలెక్టర్‌ను త్వరలో ఆహ్వానిస్తామని ఎఫ్‌త్రీ సంస్థ ప్రతినిధి రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాచారి, ఎఫ్‌త్రీ సంస్థ మేనేజర్ లక్ష్మీనారాయణ, రైతులు భీమలింగం, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



సుధ్య : నేనే రాజు నేనే మంత్రి
కిశోర్ : గౌతమ్‌నంద
తేజా మూవీమ్యాక్స్ : జయ జానకి నాయక
అలంకార్:ఇండిపెండెంట్ సిస్టర్స్
తిరుమల(వీఆర్‌డీఆర్ సినిమాస్): ఫిదా

‘మార్క్సిజానికి ప్రత్యామ్నాయం లేదు’

ఆత్మకూర్(ఎస్) : ప్రపంచానికి మార్క్సిజమే విమోచనమని, దానికి ఏదీ ప్రత్యామ్నాయం కాబోదని విశ్వసించి ఆచరించిన మహామేధావి విసవరం మోహన్‌రెడ్డి అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు జె.జనార్దన్, సీనియర్ పాత్రికేయుడు డేగల జనార్దన్ అన్నారు. మండల కేంద్రానికి విసవరం మోహన్‌రెడ్డి (63) అనారోగ్యంతో మృతిచెందాడు. శుక్రవారం మోహన్‌రెడ్డి మృత దేహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మోహన్‌రెడ్డి పార్టీకి చేసిన సేవలను కారు కొనియాడారు. కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ మోహన్ రావు, స్వాతంత్ర్య సమరయోధుడు కాకి లక్ష్మారెడ్డి, పూర్వ విద్యార్థుల ట్రస్టు సేవా సమితి గౌరవ అధ్యక్షుడు కొప్పుల రంగారెడ్డి, టీఆర్ఎస్ రైతుసంఘం రాష్ట్ర నాయకుడు కాకి దయాకర్‌రెడ్డి, టీజేఏసీ రీజనల్ కన్వీనర్ కుంట్ల ధర్మార్జున్, నాయకులు డేవిడ్‌కుమార్, డేగల వెంకటకృష్ణ, పోరెండ్ల దశరథ, గొట్టిముక్కుల గోపాల్‌రెడ్డి, పుప్పాల మల్లయ్య, కొప్పుల సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

చివ్వెంల : మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామ శివారులోని ఆలేటి ఆటం వరల్డ్ అనాథాశ్రమంలో శుక్రవారం శాంతినగర్‌కు చెందిన గందం మల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా 65 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో భార్య సుశీలమ్మ, కుమారులు నాగయ్య, గోపి కుటుంబ సభ్యులు మణెమ్మ, మహేష్, సందీప్, నాగమణి, మౌనిక, నవీన్ తదితరులు పాల్గొన్నారు,

ఘనంగా పాపన్న జయంతి



దురాజ్‌పల్లి(సూర్యాపేట) : పూలమాల వేస్తున్న నాయకులు



ఆత్మకూర్ : చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

సర్వాయి పాపన్న చిత్రపటాలకు నివాళులర్పించిన వివిధ సంఘాల నాయకులు

దురాజ్‌పల్లి(సూర్యాపేట) : తెలంగాణలో పుట్టి తెలంగాణ ప్రజల విముక్తి కోసం పోరాడి బహుజన రాజ్యాధికారాన్ని స్థాపించిన సర్దార్‌సర్వాయి పాపన్న 367వ జయంతి ఉత్సవాలను స్థానిక కల్లుగీత కార్మిక సంఘం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఎల్గూరి గోవింద్, కార్యదర్శి వెంకటేశ్వర్, కమ్యూనిస్టు సీనియర్ నాయకులు వర్ధెల్లి బుచ్చిరాములు, మల్లు నాగార్జున్‌రెడ్డి, ఎల్గూరి జ్యోతి, మట్టిపల్లి సైదులు, సుందరయ్య, సాయికుమార్ పాల్గొన్నారు.

సూర్యాపేట : సర్దార్ సర్వాయిపాపన్న 367వ జయంతి ఉత్సవాలను స్థానిక ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ గౌడ సంఘం, గౌడ యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయిపాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళిఘటించారు. కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గోపగాని వెంకటనారాయణగౌడ్, తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర కోకన్వీనర్ భూపతి నారాయణ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మొగదాల లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జైగౌడ ఉద్యమ సంఘం ఆధ్వర్యంలో..

జైగౌడ ఉద్యమ సంఘం ఆధ్వర్యంలో పాపన్న జయంతి ఉత్సవాలను స్థానిక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ నాయకులు శేషగాని నరేష్‌గౌడ్, సురేష్‌గౌడ్, మదుగౌడ్, రమేష్‌గౌడ్, శంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబుగౌడ్, గౌడ సంఘం నాయకులు బెల్లకొండ శ్రీరాములు, పుట్ట సైదులు, మెంచు వెంకన్న, నర్సయ్య, లక్ష్మణ్‌బాబు, గోపయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : పాపన్న జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు అబ్బగాని భిక్షం, గౌడ సంఘం నాయకులు గిలకత్తుల భిక్షం, గిలకత్తుల మల్లయ్య, వత్సవాయి పుల్లయ్య, అబ్బగాని రాములు, వట్టికూటి లింగయ్య, పులుసు వెంకన్న, జానయ్య, లచ్చమ్మ, సుగుణమ్మ, మల్లయ్య, బట్టిపెల్లి వెంకన్న తదితరులు ఉన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని కుడకుడ గ్రామంలో గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, పంతంగి దశరథ, బూర రాములు, రవి, నాగయ్య, క్రిష్ణ, సైదులు, సతీష్, శ్రీరాములు, సాయి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి ఘన స్వాగతం

తాళ్లగడ్డ(సూర్యాపేట) : కాం గ్రెస్ పార్టీ నాయకుల అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఈ నెల 15వ తేదీన పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసనకు దిగారు. ఈ నిరసన దీక్షను పోలీసులు భగ్నం చేశారు. తోపులాటలో ఆర్డీఆర్ సొమ్మసిల్లి పడిపోవడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. వైద్య పరీక్షలు చేయించుకుని కోలుకున్న అనంతరం శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రానికి రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసం వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ఘన స్వాగతం పలికారు.



స్వాగతం పలుకుతున్న పార్టీ కార్యకర్తలు

టీకా తప్పనిసరిగా వేయించాలి



టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

చివ్వెంల : తట్టు, రుబెల్లా వ్యాధి నివారణకోసం టీకాను తప్పనిసరిగా వేయించాలని వట్టిఖమ్మంపహాడ్ గ్రామ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం యాదగిరి అన్నారు. శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్ఎం వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎఎన్ఎం బి.ఇందిర, జి.మమత, పీఎస్ హెచ్ఎం గుగులోతు విమల, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

Zone Guide

27 నుంచి డీఎస్ఎంఎం జాతీయ సమావేశాలు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నాయకులు

దురాజ్‌పల్లి(సూర్యాపేట) : ఈనెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే దళిత్‌శోషన్ ముక్తిమంచ్(డీఎస్ఎంఎం) జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో డీఎస్ఎంఎం జాతీయ సమావేశాల కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు సుధాకర్, నాగరాజు, నరేష్, అఖిలేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

21న ఆర్టీసీ డిపోల ఎదుట ధర్నా

సూర్యాపేటటౌన్ : ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ఎదుట జరిగే ధర్నా విజయవంతం చేయాలని స్థానిక 60 ఫీట్ల రోడ్డులో పీడీఎస్‌యూ నాయకులు శుక్రవారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పోలెబోయిన కిరణ్‌కుమార్, వీరబోయిన లింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను పెంచాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కంచనపల్లి శ్రీను, వేణు, మధు, మహేష్, హరీష్, మహిపాల్, రహీం, మహేష్, చైతన్య, మౌనిక, కల్పన, నవ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



శ్రీనివాస్‌రెడ్డి
అంశం : పశువైద్యం
పశువైద్యాధికారి

చివ్వెంల :

ప్రశ్న : ఈ సీజనల్‌లో పశువులకు వచ్చే వ్యాధులేంటి?

జవాబు : ఈ సీజనల్‌లో పశువులకు వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉంది. ఆవులు, గేదేలకు గొంతు, సప్పవాపులు, గొర్రెలకు చిటుకు రోగం వంటివి వస్తాయి. అందుకుగాను టీకాలు ఉచితంగా ఇస్తాం.

ప్రశ్న : వర్షాకాలంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు ఏంటి?

జవాబు : అధిక వర్షం చల్లటి గాలుల నుంచి రక్షణ కోసం పాక నిర్మించడం, కింద ఫ్లోరింగ్ ఏర్పాటు చేయడం, పాక శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. శుభ్రమైన నీరు తాగేలా చేయాలి. ఈగల బారినుంచి కాపాడాలి.

ప్రశ్న : మండల పరిధిలో పశువుల మేత కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు : ప్రస్తుతం వర్షకాలం అయినందువల్ల అంతగా ఇబ్బంది ఉండదు. 75 శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తున్నాం

ప్రశ్న : పశువులకు సోకే వ్యాధులపై ముందస్తు చర్యలు చేపడుతున్నారా? శిబిరాలు నిర్వహిస్తున్నారా?

జవాబు : సీజనల్‌గా సోకే వ్యాధులు, నట్టలు, గాలికుంటు వ్యాధుల చికిత్స శిబిరాలను గ్రామాల వారిగా నిర్వహిస్తున్నాం.రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డెరైక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా–సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీన ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'దేవ్ దేవిద్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమనాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్





16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవుల పై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డి ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తోక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజారా
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ–2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.
1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered



BANK
POs, Clerks
Special
English Language

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination 4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా




ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి




ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

అంకెలు కలపండి.. రంగులు వేయండి



కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలి

- హరితహారం లక్ష్యాలను చేరుకోవాలి
- కలెక్టర్ సురేంద్రమోహన్
- అధికారులతో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురేంద్రమోహన్

హుజూర్‌నగర్ :

జిల్లాలోని ప్రతి మండలంలో సెప్టెంబర్ 30 నాటికి రెండు వేల మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛభారత్ పథకానికి సరిపడా నిధులు మంజూరైనందున లబ్ధిదారులను ప్రోత్సహించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. లబ్ధిదారుల దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయడంతోపాటు వెంటనే వారి పేరుతో బ్యాంకు ఖాతాలను కూడా ప్రారంభించాలన్నారు. అక్టోబర్ 1 నాటికి జిల్లా వ్యాప్తంగా వేలాది మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయ్యే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవచూపాలని సూచించారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని మండల పరిషత్‌లలో రానున్న రెండు రోజుల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా హరితహారాన్ని వేగవంతం చేసి నిర్ధేశిత లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రజలంతా మట్టి విగ్రహాలనే పూజించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు గాను ప్రతి మండలంలో ఎంపికచేసిన మూడు మేజర్ గ్రామపంచాయతీలకు పెద్ద సైజులో గల మట్టి విగ్రహాలను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మరో 20 వేల చిన్న మట్టి విగ్రహాలను కూడా ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నామని, విగ్రహాలు కావాల్సిన వారు జనహిత ఫోన్ నంబర్‌ను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు తమ భూములకు సంబంధించిన రికార్డులను సరిచూసుకోవాలన్నారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియ కొనసాగుతున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి, ఆర్‌డీఓ భిక్షానాయక్, ఎంపీపీ గొట్టె ముక్కల నిర్మల, జెడ్పీటీసీ ఎండి.హఫీజా నిజాముద్దీన్, తహసీల్దార్‌లు యాదగిరి, చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఉపాధిహామీ సిబ్బంది, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై ఐఏఎస్ అధికారితో విచారణ చేపడతాం

మఠంపల్లి : జిల్లాలోనే ప్రధానమైన భూ సమస్య అయిన మండలంలోని పెదవీడు రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 540 భూములపై మరో నెల రోజుల్లో ప్రభుత్వం ఐఏఎస్ అధికారి పర్యవేక్షణలో విచారణ జరపనున్నట్లు జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో జరిగిన హరితహారం, స్వచ్ఛభారత్‌ల సమీక్ష సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోనే చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 540 సర్వే భూములపై విచారణ జరిపిన అనంతరం హక్కుదారులకు పట్టాలివ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలో హరితహారంలో పూర్తిస్థాయిలో మొక్కలు నాటి సంరక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ మరుగుదొడ్డి నిర్మించుకునేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను ఉపయోగించేలా ప్రోత్సహించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ అంజమ్మ, ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ కృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

106 టైర్ల వాహనం

అర్వపల్లి : సూర్యాపేట–జనగాం జాతీయ రహదారిపై శుక్రవారం 106 టైర్ల భారీ వాహనం వెళ్లింది. ఈ వాహనం చెన్నై నుంచి సూరత్‌కు వెళ్తుంది. దాంతో చెట్ల కొమ్మలు, విద్యుత్ వైర్లు తగిలి తెగి పడ్డాయి. భారీ వాహనాన్ని ప్రజలు ఆసక్తిగా చూశారు.



అర్వపల్లి మెయిన్ రోడ్డులో వైర్లను పైకి ఎత్తుతున్న లారీ క్లీనర్

వైభవంగా కనకదుర్గ జాతర



కనకదుర్గ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కనకదుర్గ జాతరలో రైతులు ఏర్పాటు చేసిన ప్రభలు

మునగాల (కోదాడ) : మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కనకదుర్గ జాతరలో వివిధ వర్గాల ప్రజలు పాల్గొని వైభవంగా జరుపుకున్నారు. ప్రతి శ్రావణ మాసంలో తమ ఆరాధ్యదైవమైన కనకదుర్గ అమ్మవారి జాతరను జరుపుకోవడం గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తుంది. శ్రావణమాసంలో అమ్మవారిని కొలిస్తే పాడిపంటలు పుష్కలంగా పండుతాయన్న అభిప్రాయం గ్రామప్రజలలో ఉంది. ఈ జాతరలో భాగంగా గురువారం రాత్రి రైతులు తమ ట్రాక్టర్లకు ప్రభలను అలంకరించి పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో దాదాపు 50 ప్రభలు పాల్గొన్నాయి. అనంతరం శుక్రవారం వేకువ జాము నుంచే దేవాలయానికి భక్తుల తాకిడి మొదలైంది. జాతర సందర్భంగా దేవాలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టింది. కాగా వర్షం రావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



వరుసలో ఉంచిన ప్రభలు

బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారిగా బాధ్యతలు చేపట్టిన నరేందర్‌రెడ్డి




దురాజ్‌పల్లి(సూర్యాపేట) : సూర్యాపేట జిల్లా బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారిగా పి.నరేందర్‌రెడ్డి శుక్రవారం కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో జనగామ జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమానికి పాటుపడతామన్నారు.

రామ చిలుకా.. రాగాలు తీసే..

సూర్యాపేట జిల్లా కేంద్రం శివారులో రామచిలుకలు రాగాలు తీస్తున్నాయి. ఈ రామచిలుకల కచేరీని చూస్తూ ప్రజలు మంత్రముగ్ధులవుతున్నారు. ఈ దృశ్యాలను 'సాక్షి' కెమెరా శనివారం క్లిక్‌మనిపించింది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, సూర్యాపేట









హుజూర్‌నగర్ : పట్టణంలోని దీక్షిత్‌నగర్‌లో బగ్గా వైన్స్ ఎదుట నివాసాల మధ్య ఏర్పడిన మురుగు నీటి గుంత దోమలకు నిలయంగా మారింది. లోపించిన పారిశుద్ధ్యం నడుమ నివాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఫొటో పంపిన వారు: సురేష్, దీక్షిత్‌నగర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

అర్హులందరికి పట్టాలు ఇవ్వాలి

- జేసీ సంజీవరెడ్డి
- సాదాబైనామాలపై సమీక్ష

నేరేడుచర్ల :

తిరస్కరించిన సాదా బైనామాలను పునఃసమీక్షించి అర్హులైన వారికి పట్టాలు ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డి. సంజీవరెడ్డి కోరారు. శుక్రవారం ఆయన నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన నేరేడుచర్ల, పాలకీడు మండలాల సాదాబైనామాలపై సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పట్టాలు ఉండి కబ్జాలో ఉన్న రైతులకు వెంటనే సర్టిఫికెట్లు అందజేయాలని ఆదేశించారు. తహసీల్దార్, వీఆర్వోలు గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఉండి సాదాబైనామాల దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. అధికారులు సాదాబైనామాలను అక్రమంగా తిరస్కరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 30 వరకు సాదాబైనామాల పరిశీలనకు గడువును విధించినట్లు చెప్పారు. సమావేశంలో నేరేడుచర్ల, పాలకీడు తహసీల్దార్‌లు కృష్ణానాయక్, పద్మావతి, అప్పారావు, మన్సూర్ అలీ, మౌలానా, రాము పాల్గొన్నారు.

ఎన్‌సీఎల్ భూముల పరిశీలన

మఠంపల్లి : మండలంలోని గుర్రంబోడు తండా సమీపంలోని నాగార్జున సిమెంట్ పరిశ్రమకు చెందిన వివాదాస్పద భూములు, తోటలను జిల్లా జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి, కోదాడ ఆర్డీఓ భిక్షానాయక్‌లు శుక్రవారం పరిశీలించారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ పి.యాదగిరి విలేకరులతో మాట్లాడుతూ పరిశ్రమకు చెందిన భూముల్లో నల్లగొండ జిల్లా చందంపేట మండలానికి చెందిన పలువురు తమకు పునరావాసం కింద భూములను అప్పగించారని ఆక్రమణకు యత్నించారని పరిశ్రమ వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో జేసీ, ఆర్డీఓలు సంబంధిత వివాదాస్పద భూములను పరిశీలించి వెళ్లారని చెప్పారు. ఆయన వెంట పలువురు వీఆర్‌ఓలు ఉన్నారు.



మాట్లాడుతున్న జేసీ సంజీవరెడ్డి

మొక్కలు నాటిన కలెక్టర్



మొక్క నాటుతున్న కలెక్టర్

మేళ్లచెరువు : హరితహారంలో భాగంగా రామాపురం రెయిన్ సిమెంట్స్‌లో కలెక్టర్ సురేంద్రమోహన్ శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో హరితహారం లక్ష్యం పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రెండువేల మొక్కలు నాటిన రెయిన్ సిమెంట్స్ ప్రతినిధులను అభినందించారు. అనంతరం పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించారు. మారుమూల గ్రామాల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొట్టె సైదేశ్వరరావు, పరిశ్రమ జీఎం బాలనాగయ్య, ఏజీఎం శివాజీ, హెచ్ఆర్ మేనేజర్ విజయ్‌రెడ్డి, ఫారెస్టు అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



మొక్క నాటుతున్న ఏసీడీపీఓ విజయలక్ష్మి

నేరేడుచర్ల : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఎంపీడీఓ నాగపద్మజ కోరారు. శుక్రవారం ఆమె హరితహారం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.కృష్ణనాయక్, ఈఓపీఆర్‌డీ జ్యోతిలక్ష్మి, ఏపీఓ శేఖర్, రాంచందర్ నాయక్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు. దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సర్పంచ్ నన్నెపంగ వెంకటలక్ష్మి హరితహారం కార్యక్రమంలో భాగంగా 2వేల మొక్కలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు బట్టు మధు, పురుషోత్తం, కార్యదర్శి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని అదనపు సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని గడ్డిపల్లిలో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆమె వెంట సర్పంచ్ మాశెట్టి నాగలక్ష్మీశ్రీహరి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీరమ్మ ఉన్నారు.

మహిళలు రాజకీయాల్లో రాణించాలి

హుజూర్‌నగర్ : మహిళలు రాజకీయాలలో రాణించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వర్తకసంఘం భవనంలో జరిగిన బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు ఇంటి అచ్చమ్మ సన్మాన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించే విషయంలో మోసపూరిత వైఖరి అవలంబిస్తున్న వారిపై మహిళలు ఉద్యమించాలన్నారు. అనంతరం అచ్చమ్మను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆవుల సైదేశ్వరరావు, ఏవీ.రావు, పండ్ల హుస్సేన్‌గౌడ్, నక్కా రమాదేవి, ధూళిపాళ శ్రీనివాస్, అంబళ్ల నరేష్, ధనుంజయనాయుడు, నాగరాజు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

హుజూర్‌నగర్ : పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో శుక్రవారం పట్టణ గౌడ యువజనసంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపంచాయతీ వైస్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లుగౌడ్‌లతో పాటు పలువురు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ అమర్‌గౌడ్, తండు వెంకటరత్నంగౌడ్, మండవ శ్రీనివాస్‌గౌడ్, తండు సాయిరాంగౌడ్, పండ్ల హుస్సేన్ గౌడ్, రాజారమేష్, పులి గోవిందు, యరగాని గురవయ్య, బెల్లంకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ జయంతి వేడుకలను మండలంలోని గోపాలపురం, బూరుగడ్డ గ్రామాల్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో జైగౌడ ఉద్యమసంఘం మండల గౌరవ అధ్యక్షుడు చీకై రి సైదయ్య, మండల అధ్యక్షుడు నేలపట్ల అంజయ్యగౌడ్, జలగం రాములుగౌడ్, చీకూరి గోవిందరావుగౌడ్, గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు యరగాని రామస్వామిగౌడ్, భిక్షంగౌడ్, గురవయ్యగౌడ్, వెంకన్నగౌడ్, వీరస్వామిగౌడ్, నర్సింహారావుగౌడ్, నాగరాజు గౌడ్, లక్ష్మణ్, గోపాలకృష్ణ, నరేష్, పాల్గొన్నారు.

గరిడేపల్లి : సర్దార్‌సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆదర్శనీయుడని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గరిడేపల్లిలో శుక్రవారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు జనిగెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, గుండు రాంబాబుగౌడ్, అంబళ్ల నరేష్, కొండా సైదులు, నాయుడు భాస్కర్, పెండెం వీరయ్య గౌడ్, జోష్, భిక్షంగౌడ్, శ్రీను పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : సర్దార్ పాపన్నగౌడ్ జయంతిని శుక్రవారం నేరేడుచర్ల, పాలకీడు మండలాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుడిగె చంద్రయ్య గౌడ్, నేరేడుచర్ల మండల కన్వీనర్ రాము గౌడ్, గౌడ సంఘం నాయకులు చామకూరి వీరయ్య గౌడ్, లింగయ్యగౌడ్, సుబ్బ గౌడ్‌్న పాల్గొన్నారు.

లోకల్ వాయిస్


ఆక్రమణలు తొలగించాలి



పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల ముందు ఆక్రమణలు తొలగించాలి. వైద్యశాల ప్రహరీ వెంట పలుదుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల వైద్యశాల కనిపించడం లేదు. ఆక్రమణలు తొలగించి మంచి మొక్కలు నాటించాలి.

-కస్తాల ముత్తయ్య, హుజూర్‌నగర్

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



మన హుజూర్‌నగర్

సాక్షి సూర్యాపేట
శనివారం । ఆగస్టు । 19 । 2017

న్యూస్ బాక్స్

కొనసాగుతున్న మీజిల్స్, రుబెల్లా టీకాలు



మఠంపల్లి : టీకాలు వేస్తున్న ఫిరోజ్

మఠంపల్లి : బక్కమంతులగూడెం, త్రివేణినగర్, కస్తూరిబాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం వైద్యసిబ్బంది మీజిల్స్, రూబెల్లా టీకాలను విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ఫిరోజ్ మాట్లాడారు. రెండవ రోజు 2,500 మంది పిల్లలకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రభాకర్, హెచ్‌ఎం విజయకుమారి, వైద్యసిబ్బంది బెల్లంకొండ శ్రీనివాసరావు, భాస్కర్, రజిని, రాణి, సైదమ్మ, వాణి, నాగమణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మిజిల్స్ రుబెల్లా వ్యాధులు రాకుండా ఎంఆర్ టీకాలను శుక్రవారం నేరేడుచర్లలోని శ్రీ అంజలీ, పినాకిల్, కృష్ణవేణి, నాగార్జున, అభ్యాస్ స్కూళ్లలోని విద్యార్థులు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



కరక్కాయలగూడెంలో..

హుజూర్‌నగర్ రూరల్ : చిన్నారులకు తట్టు రూబెల్లా వ్యాధులు రాకుండా ఉండేందుకు వారందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఎంపీపీ గొట్టిముక్కుల నిర్మల అన్నారు. మండలంలోని కరక్కాయలగూడెంలో ఎంఆర్ వ్యాక్సిన్ రెండవ రోజు కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి కల్పనదుర్గ, డాక్టర్ కిరణ్, సీహెచ్‌ఓ అలివేలు మంగ, హెచ్‌ఈఓ జానిపాషా, ఎంపీహెచ్ ఏలు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గరిడేపల్లిలో వన భోజనాలు

గరిడేపల్లి :

గరిడేపల్లి, అప్పన్నపేట, వెంకట్రాంపురం గ్రామాల్లో శుక్రవారం వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు కనకదుర్గ అమ్మవారికి బోనాలతో నైవేద్యాలు సమర్పించారు. ఏటపోతులు, కోళ్లు కోసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రభ బండ్లతో ఊరేగింపు నిర్వహించారు.



శ్రావణమాస పూజలు

నేరేడుచర్ల : స్థానిక విజయదుర్గ ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



గరిడేపల్లి : కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మఠంపల్లి : స్వీట్ తినిపించుకుంటున్న నాయకులు

గరిడేపల్లి : మండల కేంద్రమైన గరిడేపల్లిలో శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, గట్టు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ బలోపేతం ఖాయమన్నారు. అనంతరం భర్త్‌డే కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త రామకృష్ణారెడ్డి, చిత్తలూరి సోమయ్యగౌడ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు చందా గోపిరెడ్డి, బొమ్మ వెంకటేశ్వర్లు యాదవ్, కారెంగుల వీరస్వామి గౌడ్, పొలైలి ముత్తయ్య, కాల్వపల్లి అంజి పాల్గొన్నారు.

మఠంపల్లి : డాక్టర్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్నె వెంకటేశ్వర్లు, యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాముల ఆదినారాయణరెడ్డి, గోపు ఆనందరెడ్డి, జయభారత్‌రెడ్డి, నాగరాజు, వీరాస్వామి, వెంకటేశ్వర్లు, సైదులు, గంగూలి తదితరులు పాల్గొన్నారు.



మేళ్లచెరువు : కేక్ కట్ చేస్తున్న సత్యనారాయణరెడ్డి

మేళ్లచెరువు : డాక్టర్ గట్టు శ్రీకాంతరెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని కందిబండ, దొండపాడులో చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షుడు కలగొట్ల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మేళ్లచెరువు మండల అధ్యక్షుడు పొనగండ్ల సత్యనారాయణరెడ్డి చెన్నకేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మట్టా నర్సిరెడ్డి, ధనపాటి రాధారెడ్డి, నరేందర్‌రెడ్డి, శంభిరెడ్డి, పేరం సూరారెడ్డి, పత్తిపాటి రవీందర్‌రెడ్డి, మహ్మద్ యూసూబ్, శేషం వెంకట్రామయ్య, పిన్నపురెడ్డి సత్యనారాయణరెడ్డి, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

నేరేడుచర్ల : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని నేరేడుచర్ల ఎస్ఐ ఇస్తారాణి కోరారు. శుక్రవారం ఆమె నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడారు. నిర్వాహకులు మండపం వద్ద ఏర్పాటుచేసే మైకు, విద్యుత్, ఇతర అనుమతులను తీసుకోవాలని కోరారు. మండపాల వద్ద అసాంఘీక కార్యక్రమాలు, మద్యం సేవించడం, జూదం ఆడడం, డీజేలు పెట్టడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు కొణతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, ఇనుపాల పిచ్చిరెడ్డి, పాల్వాయి రమేష్, తాళ్లూరి రమేష్ నాయుడు, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, కోటేశ్వరరావు, మల్లయ్య, బచ్చలకూరి ప్రకాశ్, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

మఠంపల్లి : కాలపల్లితండాకు చెందిన ఎల్‌హెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు భరత్‌నాయక్ స్థానిక స్పందనయూత్ ఆధ్వర్యంలో రూ.5 వేల విలువ గల ప్లేట్లు, గ్లాసులను విద్యార్థులకు పంపిణీ చేశారు. శుక్రవారం ఆయన కాలపల్లి తండా, దొనబండతండా, అల్లీపురం పాఠశాలల్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగరాజు, యూత్ సభ్యులు, రంగా, రాజు, రవి, రాజేష్, నర్సింహ, శ్రీను, హెచ్‌ఎంలు ప్రసాదరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

మఠంపల్లి ఎస్ఐగా జానయ్య



మఠంపల్లి : మండల ఎస్ఐగా వి.జానయ్య శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. కాగా ఇప్పటి వరకు ఎస్ఐగా పని చేసిన కె.నరేష్ నేరేడుచర్ల బదిలీ కాగా ఆయన స్థానంలో సూర్యాపేట జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో పని చేస్తున్న జానయ్య బదిలీపై మఠంపల్లికి వచ్చాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని వర్గాల సహాయ సహకారాలతో చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

హుజూర్‌నగర్ : పట్టణంలోని విద్యుత్ డీఈ కార్యాలయంలో నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ ఫోరమ్ నిర్వహిస్తున్నట్లు డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానికంగాఆయన విలేకరులతో మాట్లాడుతూ కస్టమర్ సర్వీస్ సెంటర్లలో పరిష్కారం కాని విద్యుత్ సమస్యలు ఏవైనా ఈ పరిష్కార వేదికలో పరిష్కరింస్తామన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

ఇంటర్వ్యూ



వరాల నర్సింహారెడ్డి
అంశం : జాతర-బందోబస్తు
సీఐ, హుజూర్‌నగర్

ప్రశ్న : ముత్యాలమ్మ జాతరకు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు?

జవాబు : జాతర బందోబస్తుకు ముగ్గురు సీఐలు, 10 మంది ఎస్ఐలు, 100 మంది పోలీస్ సిబ్బందితో ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న : అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలా పర్యవేక్షణ చేస్తారు ?

జవాబు : బందోబస్తు పోలీసులతో పాటు ఐడీ పార్టీ సిబ్బంది భక్తుల మధ్యలోనే తిరుగుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ చేస్తాం.

ప్రశ్న : దేవాలయాల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా చేపడుతున్న చర్యలేమిటి?

జవాబు : రెండు ముత్యాలమ్మ దేవాలయాలకు వన్ వే మార్గాలను ఏర్పాటు చేసి భారీ వాహనాలు వెళ్లకుండా, ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తాం.

ప్రశ్న : ప్రభ బండ్ల ఊరేగింపులో ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఏ విధంగా చూస్తారు?

జవాబు : ప్రభ బండ్ల ఊరేగింపును ప్రారంభం నుంచి పర్యవేక్షిస్తూ ఒక క్రమపద్ధతిలో ఊరేగింపు జరిగే విధంగా చూస్తాం. ఘర్షణకు దారి తీసే పరిస్థితులను కల్పించిన వారిపై కఠిన చర్యలు తప్పవు.

ప్రశ్న : జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారా ?

జవాబు : ఉత్సవ కమిటీ సభ్యులు, నగరపంచాయతీ అధికారులతో జాతర ఏర్పాట్లు, పోలీస్ బందోబస్తుపై సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశాం.



కోదాడ : చిలుకూరు మండలం దూదియాతండాలోని 11వ వార్డులో మంచినీటిబోరు పనిచేయడం లేదు. దీంతో దానిని పశువులను కట్టెయడానికి ఉపయోగిస్తున్నారు. దానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

ఫొటో పంపినవారు : బానోతు కిరణ్, దూదియాతండ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

తీరనున్న తాగునీటి కష్టాలు



- రూ.14.20 కోట్లతో మిషన్ భగీరథ పనులు
- 40 గ్రామాలకు జలాలు
- ఒక్కరికి వంద లీటర్ల నీరు

మోతె మండల ప్రజల భగీరథ ప్రయత్నం ఫలిస్తోంది. పక్కనే సాగర్ జలాలు పారుతున్నా గుక్కెడు నీటికి నోచుకోక ఇన్నాళ్లు అవస్థలు పడ్డారు. గొంతు తడుపుకోవడానికి కాసిన్ని నీళ్లవ్వ మని ఎన్నో పోరాటాలు చేశారు. వీటిన్నిటికి ఒక్కటే పరిష్కారంగా ప్రతి ఇంటికి మనిషికి వంద లీటర్ల చొప్పున తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు మండలంలో పూర్తయ్యాయి. దీంతో అతి త్వరలో ఇంటింటికీ రక్షిత జలాలు అంద నున్నాయి. -మోతె

మోతె మండలంలోని 18 గ్రామ పంచాయితీల పరిధిలో 46,859 మంది జనాభా ఉంది. 40 ఆవాస గ్రామాలతో కలిపి మిషన్ భగీరథ పథకం లో రూ.14.20 కోట్లు ప్రభుత్వం మంజూరి చేసింది. ఈ పథకంలో భాగంగా మండలంలో నీటి సరఫరా కోసం 73 కిలో మీటర్ల అంతర్గత పైపులైన్లు వేశారు. 38 ట్యాం క్‌ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మండలానికి పాలేరు జలాల ద్వారా 36 గ్రామాలకు, సూర్యాపేట పథకం ద్వారా 4 గ్రామాలకు నీటి సరఫరా చేసేలా అధికారులు రూపకల్పన చేశారు. పైప్‌లైన్లు పూర్తి కావ డంతో ఇటీవల కలెక్టర్ సురేంద్రమోహన్ ట్రాయల్ రన్‌ను ప్రారంభించారు.

అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌తో అంచనాలు

మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామా లకు నీటి సరఫరా కోసం 2033 సంవ త్సరం నాటి జనాభా అంచనాలకు అనుగు ణంగా ప్రణాళిక తయారు చేశారు. ఈపీఏ నెట్ అనే అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌ను ఇందుకు వినియో గించనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు. ఈ సాఫ్ట్‌వేర్‌తో గ్రామ జనాభా, ఇళ్ల సంఖ్యతో ప్లాన్ తయారవుతోంది. దీంతోపాటు గ్రామాల్లో ప్రతి ఇంటికి సమానంగా నీటి సరఫరా అయ్యే విధంగా రూపొందిస్తు న్నారు. ఇందుకోసం ప్రతి ఇంటికి నాన్ రిటర్న్ వాల్వ్‌తో కూడిన కనెక్షన్లు ఏర్పాటు చేయను న్నారు. దీని ద్వారా ప్రతి ఇంటికి నిమిషానికి ఐదు లీటర్ల నీరు సరఫరా కానుంది. ఈ విధానం వల్ల చివరి ఇళ్లకు సైతం నీరు సమానంగా సరఫరా అవుతుంది. ఇలా చేస్తే ప్రస్తుతం అస్తవ్యస్తంగా అవుతున్న నీటి సరఫరాకు అడ్డుకట్ట పడే అవ కాశం ఉంది.

డిసెంబర్ చివరలో నీళ్లిస్తాం..

మండలంలో మొదటి దశ మంజూరైన నిధులతో ఓహె చ్‌ఎస్ఆర్ ట్యాంక్ నిర్మా ణ పనులు ప్రారంభించాం. ట్యాంక్‌ల నిర్మాణం పూర్తైన తర్వాత గ్రామాల మధ్య అంతర్గత పైపులైన్లు వేస్తాం. ఈ పథకం ద్వారా మండ లంలో 11,800 గృహాలకు నల్లా కనెక్షన్లు ఇస్తాం. ప్రతి వ్యక్తికి రోజుకు వంద లీటర్ల చొప్పున నీటిని సరఫరా చేయాల్సి ఉంది. ఈ ఏడాది చివరి నాటికి నీటిని సర ఫరా చేస్తాం.

–ప్రేమ్‌కుమార్, ఏఈ ,ఆర్‌డబ్ల్యూఎస్

న్యూస్ బాక్స్

ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న డీఎస్పీ రమణారెడ్డి

కోదాడ : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని కోదాడ డీఎస్పీ రమణారెడ్డి కోరారు. శుక్రవారం కోదాడలోని కాశీనాథం కల్యాణ మండ పంలో జరిగిన శాంతిసంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండ పాల ఏర్పాటు, అనుమతులు తదితర అంశాలలో నిబంధనలను తప్పక పాటించాలని కోరారు. భక్తితో జరుపుకొనే కార్యక్రమాల్లో ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కోదాడ పట్టణ సీఐ రజితారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రవి, హుజూర్‌నగర్ సీఐ నర్సింహారెడ్డి, కోదాడ ఆర్డీఒ భిక్షానాయక్, తహసీల్దార్ వందనపు శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు యాదా రమేష్‌తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి



మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధులు

కోదాడ: విద్యార్థులు అం దివచ్చిన ప్రతి అవకాశా న్ని సద్వినియోగం చేసు కోవాలని కోదాడలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగార్జునరావు కోరారు. శుక్రవారం కళాశాలలో కార్వే కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళ లో ఆయన మాట్లాడారు. ప్రతిభ చూపిన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేసి నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి జి.ఆదిత్య, కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ, వంశీకృష్ణ, కృష్ణారావు పాల్గొన్నారు.

రజక సంఘానికి స్థలం కేటాయింపు

కోదాడఅర్బన్ : కొమరబండ రజకసంఘానికి గ్రామంలోని ఊరచెరువు పక్కన గల 550 గజాల స్థలాన్ని కేటాయించారు. శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సంపెట రవి, ఎంపీటీసీ బత్తుల వెంకటే శ్వర్లు రజక సంఘ నాయకులకు కేటాయింపు పత్రాలను అందజేశారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

మోతె : మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ క్యాంప్ నిర్వహించే కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని డీఎంహెచ్ఓ తండు మురళీమోహన్ ఆదేశించారు. శుక్ర వారం మోతె పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్థానికంగా ఉన్న సమ స్యలను, ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంప్‌ల గురించి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగమణి, సిబ్బంది అడిగి తెలుసుకు న్నారు. అనంతరం మాట్లాడుతూ వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 2,56,000 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయడానికి 2వేల క్యాంప్‌లతో పాటు మరో 33 మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ క్యాంపులు సెప్టెంబర్ 25 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. అనంతరం పీహెచ్‌సీలో గోడలకు అమర్చిన ఆల్బం చిత్రాలను పరిశీలించారు. ఆయన వెంట శ్రీనివాస్, రామకృష్ణ, పీహెచ్‌సీ సిబ్బంది ఉన్నారు.



ఆల్బం ఫొటోలను పరిశీలిస్తున్న తండు మురళీమోహన్

'ఆరోగ్యలక్ష్మి'ని సద్వినియోగం చేసుకోవాలి

- మహిళా శిశుసంక్షేమ శాఖ రీజనల్ ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి

మునగాల : మహిళా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యలక్ష్మి పథకాన్ని మహిళలు సద్విని యోగం చేసుకోవాలని మహిళా శిశుసంక్షేమ శాఖ రీజనల్ ఆర్గనైజర్ మాలె శరణ్యారెడ్డి కోరారు. శుక్రవారం ఆకుపా ముల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలు నాటి నీళ్లు పోశారు. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పు చేయించుకొని ప్రభుత్వం అందించే కేసీఆర్ కిట్‌ను ఉప యోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వి.మున్నయ్య, సీడీపీఓ కె.కృష్ణకు మారి, ఏసీడీపీఓలు, కమలప్రియ, వెంకటలక్ష్మి, జూని యర్ అసిస్టెంట్లు అభివర్మ, జి.వీరయ్య పాల్గొన్నారు.



మొక్కలకు నీళ్లు పోస్తున్న శరణ్యారెడ్డి

లోకల్ వాయిస్

12 గంటల విద్యుత్ చాలు..



మోతె : వ్యవసాయానికి ప్రభుత్వం చేస్తున్న 24 గంటల విద్యుత్‌కు బదు లుగా 12 గంటల సరఫరా చేస్తే చాలు. 24 గంటల సర ఫరా వల్ల బోర్ బావు ల్లో నీళ్లు పూర్తిగా అడు గంటుతున్నాయి. దీని వల్ల భూగర్భ జలాలు పూర్తిగా పడిపోయే ప్రమాదం ఉన్నది.

-అన్నం ఇంద్రారెడ్డి, రైతు, బుర్కచర్ల

కాల్వల నిర్మాణం చేపట్టాలి



మోతె : రెండేళ్ల క్రితం మండల వ్యా ప్తంగా చెర్వులు, కుం టల అభివృద్ధికి ప్రభు త్వం నిధులు మంజూ రి చేసింది. కాంట్రా క్టర్లు పనులు ప్రారం భించి మధ్యలోనే వది లేశారు. వాటిని తిరిగి ప్రారం భించాలి.

-ఎర్ల పద్మారావు, రావిపహాడ్

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

12
మన కోదాడ
సాక్షి సూర్యాపేట
శనివారం | ఆగస్టు | 19 | 2017



న్యూస్‌బాక్స్

ఖానాపురంలో రెవెన్యూ గ్రామసభ

కోదాడఅర్బన్ : అనంతగిరి మండలంలోని ఖానాపురంలో శుక్రవారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ అరుణారెడ్డి పాల్గొని పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరయ్య, వార్డు సభ్యుడు రమేష్, వీఆర్‌ఓ కల్యాణి పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి టీకాలు వేయించాలి

చిలుకూరు : ప్రతి చిన్నారికి తట్టు రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని ఎంపీటీసీ వేమూరి సతీష్ సూచించారు. శుక్రవారం రామాపురంలో తట్టు రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రమోదర్‌కుమార్, ఏఎన్‌ఎమ్‌లు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

కోదాడఅర్బన్ : జిల్లా ఉత్తమ ఎంపీడీఓగా ఎంపికైన కోదాడ ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డిని శుక్రవారం ఎంపీపీ దేగ రాణితో పాటు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఎంపీడీఓను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమాలలో తహసీల్దార్ శ్రీదేవి, ఈఓపీఆర్‌డీ సాంబిరెడ్డి, సూపరింటెండెంట్ సుగుణకుమార్, సీనియర్ అసిస్టెంట్ సీజర్‌జాన్, ఎంఈఓ గోపయ్య, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

100 శాతం మరుగుదొడ్లు నిర్మించాలి

కోదాడఅర్బన్ : ఉమ్మడి కోదాడ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛభారత్ పథకం కింద 100శాతం మరుగుదొడ్లను నిర్మించి, ఓడీఎఫ్ మండలంగా ప్రకటించేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కోదాడ ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి తెలిపారు. స్వచ్ఛ భారత్ పథకంపై శుక్రవారం కోదాడ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 2నాటికి మండలంలో 2,500 మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏరియా కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ, ఎంపీపీ దేగ రాణి, కోదాడ, అనంతగిరి తహసీల్దార్లు వి.శ్రీదేవి, అరుణారెడ్డి, ఈఓపీఆర్‌డీ సాంబిరెడ్డి, ఎంఈఓ గోపతి గోపయ్య, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మునగాల : స్వచ్ఛభారత్ పథకంలో మంజూరైన మరుగుదొడ్లను ప్రతిఒక్కరూ నిర్మించుకోవాలని ఎంపీడీఓ నంద్యాల ప్రేమ్‌కరణ్‌రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్‌అసిస్టెంట్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మండలానికి 4,793 మరుగుదొడ్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్‌రావు, ఎంపీపీ నల్లపాటి ప్రమీల, ఈఓఆర్డీ ఎన్.నాగేశ్వర రావు, ఉపాధి ఏపీఓ బొల్లికొండ వెంకన్న, పలు గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఉపాధిహామీ పథకం ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది

కోదాడ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సహకారం మరువ లేనిదని కోదాడ ఎంఈఓ గోపతి గోపయ్య అన్నారు. శుక్రవారం రెడ్లకుంట ప్రభుత్వ పాఠశాలకు సహకారం అందించిన దాతలను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థుల కోసం ఎన్ఆర్ఐ చిత్తలూరి కోటేశ్వరరావు రూ.40 వేల విలువ చేసే ప్రొజెక్టర్‌ను అంద చేయగా ఆయన సోదరుడు పిచ్చయ్య దానిని ప్రారంభించారు. క్రీడా వస్తువులు, టై బెల్టులు, మైక్‌సెట్, ప్లేట్లు, ప్యాన్లు, అదనపు తరగతి, వాటర్ ట్యాంక్‌లను సమకూర్చిన దాతలు కె.రవి, మల్లెల బ్రహ్మయ్య, ఎస్.అప్పారావు, శ్రీను, పుల్లయ్య, వెంకయ్య, సత్యనారాయణ, మల్లెల సుబ్బారావు, లక్ష్మణరావు, సర్పంచ్ మరియమ్మ, నాగరాజు, విశ్వేశ్వర రావు, రమా జ్యోతిబసులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ గురుప్రసాద్, హెచ్‌ఎం లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దాతలు అందజేసిన వస్తువులను పరిశీలిస్తున్న ఎంఈఓ

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్

నడిగూడెం : ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుందూరు వసంతమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. గత సమావేశంలో చేసిన తీర్మాలను పరిష్కరించారా అని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే పద్మావతి అడుగగా అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని, చేసిన ప్రతి పనికి నివేదికలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి రామాపురం పరిధిలో గల 190 సర్వే భూముల రైతులకు కూడా ఎకరానికి రూ.4000 పథకాన్ని మంజూరు చేయాలని కోరారు. మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి.జలీల్ నడిగూడెం నుంచి బరాఖత్ గూడెంకు వెళ్లే డబుల్ రహదారి నిర్మాణపు పనులు నత్తనడకన జరుగుతున్నాయని సభదృష్టికి తీసుకెళ్లడంతో ఆ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత జేఈ సురేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు మార్తి ఉపేందర్, వైస్‌ఎంపీపీ గుండు పద్మ, ఎంపీడీఓ తోకల శాంతకుమారి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి

పాపన్న జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

కోదాడ : రాజరికాన్ని ఎదిరించి బహుజనుల రాజ్యస్థాపనకు కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించడంతో పాటు ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా పట్టణంలోని మార్కెట్ అతిథి గృహంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి యల్లయ్యగౌడ్, కట్టికోల యల్లయ్య, బండి లింగయ్య, నాగేశ్వరరావు, రాజు, పాపారావు పాల్గొన్నారు.

చిలుకూరు : జై గౌడ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చిలుకూరు గ్రంథాలయంలో శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో జైగౌడ ఉద్యోగ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు సురగాని లింగయ్యగౌడ్, నాయకులు జైగౌడ సంఘం నాయకులు కొండా వెంకటేశ్వర్లు, కొండా వీరబాబు, కొండా యర్రయ్య పాల్గొన్నారు.



చిలుకూరు : నివాళులర్పిస్తున్న నాయకులు

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో జైగౌడ సంఘం ఆధ్వర్యంలోసర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైగౌడసంఘం మండల కన్వీనర్ గండు అంజయ్య మాట్లాడారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు మామిడి శ్రీనివాస్‌గౌడ్, నారగాని వెంకటేశ్వర్లుగౌడ్(పెద్ద గౌడ్), బత్తిని భద్రంగౌడ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, గండు రాముగౌడ్, మండవ కృష్ణగౌడ్, అనంతు మైసయ్య గౌడ్, అనంతు రవిగౌడ్, అనంతుల శ్రీనుగౌడ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో 'హరితహారం'

నడిగూడెం : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతోపాటు, వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కొండలమ్మ, స్వర్ణ, శకుంతల, సవిత, కవిత, తదితరులు పాల్గొన్నారు.



Zone Guide

మసీదు కమిటీ ఎన్నిక

కోదాడఅర్బన్ : కోదాడ మండల పరిధిలోని కొమరబండలోని కేఎల్ఆర్ ఎవిన్యూ ఎదురుగా ఉన్న మసీదు కమిటీని శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా షేక్ ఇమాంసాహెబ్, ఉపాధ్యక్షుడిగా షేక్ నవాబ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాజావిలయా, కోశాధికారిగా షేక్ ఖాదర్‌పాషా, గౌరవ సలహాదారులుగా ఎండి.ఖాజామియా, ఎండి.మునీరుద్దీన్, షేక్ జానిమియా, అల్లాబక్ష్, ఎస్‌ఏ సుభానిలతో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

చిలుకూరు ఎస్ఐగా సుధీర్ కుమార్



చిలుకూరు : చిలుకూరు ఎస్ఐగా సుధీర్ కుమార్ శుక్రవారం విధుల్లో చేరారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి చట్టపరమైన సమస్యలున్నా తనను నేరుగా గానీ, 9440700058 నంబరును సంప్రదించాలని కోరారు.

ఉత్తమ తహసీల్దార్‌గా రాజేశ్వరి

మోతె : జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికైన మోతె తహసీల్దార్ రాజేశ్వరికి శుక్రవారం కలెక్టర్ సురేంద్రమోహన్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మోతె తహసీల్దార్ కార్యాలయంలో ఆమెను పలువురు అధికారులు, సిబ్బంది అభినందించారు.



ప్రశంసపత్రం అందజేస్తున్న కలెక్టర్

ఇంటర్వ్యూ



పేరు : డాక్టర్ రవికుమార్
అంశం : దూడల సంరక్షణ
హోదా : పశువైద్యాధికారి

నడిగూడెం:

ప్రశ్న: దూడల సంరక్షణ ఎలా చేపట్టాలి ?
జవాబు : దూడలు పుట్టిన అరగంట లోపే జున్ను పాలు తాగించాలి. ఇలా చేయడం వల్ల దానికి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

ప్రశ్న: దూడలకు వచ్చే ప్రాణాంతక వ్యాధులేవి ?
జవాబు : దూడలకు బొడ్డు వాపు అనే ప్రాణాంతక వ్యాధి సోకుతుంది. దీని నివారణకు ముందుగానే పుట్టిన వెంటనే బొడ్డు కత్తిరించి టించర్ అయోడిన్ రాయాలి. దీని వల్ల క్రిములు బొడ్డు ద్వారా శరీరంలోకి ప్రవేశించకుండా ఉంటుంది.

ప్రశ్న: దూడల్లో నట్టల నివారణ చర్యలు ఎలా తీసుకోవాలి ?
జవాబు : దూడలు పుట్టిన 10 రోజులకు మొదటిసారి నట్టల మందు తాపించాలి. ఆరు నెలలు వయస్సు వచ్చే వరకు క్రమం తప్పకుండా తాపించాలి. ఇలా చేస్తే ఎదుగుదల బాగా వస్తుంది.

ప్రశ్న: ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులు ఏమిటీ ?
జవాబు : ఈ సీజన్‌లో గేదెలకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదమున్నది. అధిక జ్వరం ఉండడం, నోరు మరియు గిట్టల మధ్య పుండ్లు ఏర్పడడం, కళ్లు ఎర్ర బడడం దీని లక్షణాలు. చికిత్స చేయకపోతే మృతి చెందే ప్రమాదమున్నది.

ప్రశ్న: గాలి కుంటు నివారణ చర్యలేమిటి ?
జవాబు : గాలి కుంటు రాకుండా ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా పశువులకు ఉచితంగా టీకాలు వేస్తాం. పాడి రైతులు సద్వినియోగం చేసుకోవచ్చు.

హలో సాక్షి..

తిరుమలగిరి 9010009974,	తుంగతుర్తి 9705346259,
నూతనకల్ 9705346256,	నాగారం 9948303832,
అర్వపల్లి 9705346251,	మద్దిరాల 9550434781

సాక్షి సూర్యాపేట

మన తుంగతుర్తి

శనివారం | ఆగస్టు | 19 | 2017





తిరుమలగిరి : మండల కేంద్రంలోని 14వ వార్డులో సైడ్ కాల్వ నిర్మాణ పనులు గ్రామ పంచాయితీ వారు చేపడుతున్నారు. కాల్వ లోనే విద్యుత్ స్తంభం ఉంది. విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

ఫొటో పంపినవారు : కె.కిరణ్‌కుమార్, తిరుమలగిరి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

తండాకు దారిలేక ఇక్కట్లు

- పట్టించుకోని పాలకులు
- ఇబ్బందుల్లో గిరిజనులు



కొత్తతండాకు వెళ్లేదారి



కోతకు గురై ప్రమాదకరంగా దారి

నాగారం : పాలకుల నిర్లక్ష్యం గిరిజ వాసులకు శాపంగా మారింది. వాళ్ల తండాకు వెళ్లాలంటే పంటపొలాలు మధ్య నుంచే తప్ప మరో దారిలేదు. మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామ ఆవాసం కొత్తతండా వాసులకు సరైన దారిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత 20 సంవత్సరాల క్రితం మామిడిపల్లి గ్రామానికి 2కిలోమీటర్ల దూరంలో కొత్తతండా ఏర్పడింది. ఇక్కడ సుమారు 30 ఇళ్లు, 120 మంది జనాభా నివసిస్తున్నారు. ఈ తండా నుంచి సుమారు 20 మంది విద్యార్థులు నడకదారిన నిత్యం 2కిలోమీటర్లు ఈ పంట పొలల మధ్య నుంచే పాఠశాలకు వెళ్తుంటారు. ఈ తండావాసులకు ఏదైన ప్రమాదం జరిగితే కనీసం అంబులెన్స్ సైతం రాలేని పరిస్థితి నెలకొంది. నిత్యవసర వస్తువులైన, రేషన్ సరుకులైన రెండు కిలో మీటర్ల దూరం నడకదారిన ప్రయాణం చేసి తెచ్చుకోవాల్సిందే.

అడుగడుగునా ప్రమాదమే..

ఈ తండాకు వెళ్లాంటే మామిడిపల్లి గ్రామంలోని ఎస్సారెస్పీ 71డీబీఎం కాల్వ గుండా వెళ్లాలి. ఈ కాల్వ పక్క నుంచి ఏర్పాటు చేసిన మట్టిదారి పూర్తిగా కోతకు గురై పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. సైకిళ్లు, బైక్‌లు మినహా కనీసం ఎడ్లబండ్లు కూడా పోలేని పరిస్థితి. నిత్యం పాఠశాలకు వెళ్లే విద్యార్థులు దారిగుండా ప్రయాణిస్తుంటారు. ఈ పంట పొలాల మధ్య పాములు, విషపురుగులు సంచరిస్తుంటాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనకు గురవుతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి తండాకు దారిని ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

దారి ఏర్పాటు చేయాలి



తండాకు దారిలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందనలేదు. మాకు ఏ అవసరం వచ్చినా ఈ పంటపొలాల నుంచి రాకపోకలు కొనసాగించాల్సిందే. అధికారులు స్పందించి దారి ఏర్పాటు చేయాలి.

- లకావత్ సుమన్, కొత్తతండావాసి

సర్దార్ పాపన్నకు నివాళి



నాగారం : నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



తిరుమలగిరి : నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి : సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతీ వేడుకలను గౌడ సంఘం ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొమ్మినేని సతీష్ మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కోసంపోరాడిన గొప్ప వ్యక్తి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిలకత్తుల రాముగౌడ్, కందురి సోమయ్య, నల్ల చక్రపాణి, శ్రీనివాస్, స్వామి, శ్రీకాంత్, నాగరాజు, మల్లేష్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నాగారం : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు పొదిల రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కుంభం లింగయ్యగౌడ్, వడ్లకొండ వెంకన్నగౌడ్, అనంతుల సత్తయ్యగౌడ్, పొదిల ఉమేష్‌గౌడ్, మొగలగాని అనిల్‌గౌడ్, ఉప్పలయ్యగౌడ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 367 జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు తునికి సాయిలు, గౌడ సంఘం నాయకులు గుండగాని రాములుగౌడ్, పులుసు వెంకటనారాయణగౌడ్, యాదగిరిగౌడ్, కట్ల మల్లయ్య, తొట్ల సుధాకర్‌గౌడ్,



నూతనకల్ : పెద నెమిలలో..

నూతనకల్ : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్, రేసు రాములుగౌడ్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పెద నెమిలలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మొగుళ్ల వెంకన్న, తొట్ల వెంకన్న, వెంకన్న, మారగాని మారయ్య, రాములు, మల్లయ్య పాల్గొన్నారు.



మద్దిరాల : పోలుమల్లలో..

మద్దిరాల : సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపెల్లి యాదగిరి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఉప్పలయ్య, గౌడ సంఘం మండల ఉపాధ్యక్షుడు తీగల వెంకన్న, మద్దెల నరేష్, ప్రధాన కార్యదర్శి, చిత్తలూరి సతీష్, కోశాధికారి తోన్కునూరి రమేష్, కన్నా వీరన్న, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.



తుంగతుర్తిలో..

న్యూస్ బాక్స్

దాతలు సహకరించాలి



క్రీడాసామగ్రిని అందజేస్తున్న దృశ్యం

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం తబిత కోరారు. శుక్రవారం గ్రామానికి చెందిన సీఐ ఎల్లెంల మన్మోహన్ తన కూతురు మనస్విని జ్ఞాపకార్థం రూ. 5వేల విలువ చేసే క్రీడా సామగ్రిని ఎల్లెంల కొమిరెల్లి పాఠశాలకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి రంగయ్య, పీడీ సోమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాత చేయూత అభినందనీయం



మొక్కలు, నగదు పంపిణీ చేస్తున్న పట్టాభి, సోమనాథం

అర్వపల్లి : పర్యావరణ పరిరక్షణకు ఇంటింటికీ ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడం, వాటి నిర్వహణ ఖర్చులు చెల్లించడానికి దాత ముందుకు రావడం అభినందనీయమని ప్రముఖ చిన్న పిల్లల వైద్యనిపుణుడు, రిటైర్డు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పట్టాభి అన్నారు. శుక్రవారం కోడూరు ప్రాథమికొన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన చెంచల సోమనాథం పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి 10మొక్కల చొప్పున 80మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలతో పాటు వాటి నిర్వహణకు నెలకు రూ. 50చొప్పున మొదటి నెల డబ్బులను కూడా ఉచితంగా పంచారు. కార్యక్రమంలో దాత చెంచల సోమనాథం, హెచ్ఎం ఎం. సాయిలు, ఉపాధ్యాయులు డి. లాలు, ఆర్. ప్రభాకర్, ఎం. రాము, ఎస్. రామకృష్ణ, బి. వీరభద్రం, సీఆర్‌పి వెంకట్‌రెడ్డి, చెంచల సురేష్, రమేష్, నరేష్ పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



లోకల్ వాయిస్

డ్రెయినేజీ నిర్మించాలి



నూతనకల్ : మండల కేంద్రంలోని సూర్యాపేట–దంతాలపల్లి ప్రధాన రహదారిపై వర్షపు నీరు, మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీ నిర్మించి సమస్యను పరిష్కరించాలి.

- మాదిరెడ్డి విజయేందర్ రెడ్డి

వీధులన్నీ బురదమయం



నూతనకల్ : గ్రామంలో వీధులన్నీ చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారుతున్నాయి. సీసీ రోడ్లను నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగించాలి.

- ఉప్పల మల్లయ్య, లింగంపల్లి

న్యూస్ బాక్స్

మూడు ఇసుక ట్రాక్టర్ల సీజ్

అర్వపల్లి : మూసీనది పరివాహక ప్రాంతం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు మూడు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశారు. జాజిరెడ్డిగూడెం శివారులోని మూసీ నదిలో 2, కొత్తగూడెం వద్ద ఒక ఇసుక ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకొని పీడీపీపీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎ. మోహన్‌రెడ్డి తెలిపారు. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

50 మందికి వైద్యసేవలు

అర్వపల్లి : మండలంలోని రామన్నగూడెం, కొత్తగూడెం గ్రామాల్లో శుక్రవారం 104 సిబ్బంది వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 50 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ పి. నాగలక్ష్మి, ఎల్‌టి సమ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

పెసరపంట ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు

మద్దిరాల : పెసర పంటను ధ్వంసం చేసినందుకు గానూ ఇద్దరు వ్యక్తులపై శుక్రవారం కేసు నమోదైంది. ఎస్ బలరాం తెలిపిన వివరాల ప్రకారం ముకుందాపురం గ్రామానికి చెందిన నాగమల్లు, లచ్చిరెడ్డి అనే ఇరువురు కలిసి అదే గ్రామానికి చెందిన సంగం పద్మ పెసర చేనును ధ్వంసం చేశారు. ఆ సమయంలో పద్మ వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా వారు ఆమెను తిట్టారు. ఈ మేరకు బాధితురాలి ఫిర్యాదు చేయడంతో నాగమల్లు, లచ్చిరెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

టీకాలు వేయించాలి





తిరుమలగిరి : టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారి, అర్వపల్లి : తిమ్మాపురంలో టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

తిరుమలగిరి : తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకాలను తప్పక వేయించాలని జిల్లా టీకాల అధికారి కోటాచలం కోరారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలను తప్పని సరిగా వేయించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప్తి ప్రియాంక, సిబ్బంది లలిత, రమ, శ్రీలత పాల్గొన్నారు.

నాగారం : తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ తట్టు, రుబెల్లా టీకాలను తప్పక వేయించాలని స్థానిక సర్పంచ్ సీహెచ్ చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఈటూరు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 220 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం టి.మల్లేశం, ఏఎన్‌ఎం కళమ్మ, ఉపాధ్యాయులు వెంకన్న, ఉపేందర్, రమేష్, సత్తిరెడ్డి, అంజయ్య, పసుపులేటి రఘు, రమానో, భాస్కర్‌రావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు చొరవచూపాలి

అర్వపల్లి : పాఠశాలల్లో చదువుకునే పిల్లలందరికీ ఎంఆర్ టీకాలు వేయించేలా ఉపాధ్యాయులు చొరవచూపాలని మండల వైద్యాధికారి టి. మోహన్ కోరారు. శుక్రవారం తిమ్మాపురం పాఠశాలల్లో టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీడి వీరస్వామి, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, హెచ్‌ఎం శ్రీనివాస్, వైద్యసిబ్బంది ప్రసాద్, కవిత, స్వప్న, అంజలి, స్వరూప, సైదమ్మ, సుధ పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రతిఒక్కరూ తట్టు, రుబెల్లా వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని డాక్టర్ కృష్ణనాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, జెడ్పీహెచ్‌ఎస్, మేరీ మధర్ పాఠశాలలో ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మన్సూర్‌ఆలీ, హెచ్‌ఎంలు సుందర్‌రావు, సంతోష్, వైద్యసిబ్బంది సముద్రాల సూరి, నర్సయ్య, వినోద, సోమయ్య, చారి, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.



నాగారం : ఈటూరులోని జెడ్పీహెచ్‌ఎస్‌లో..



తుంగతుర్తిలో..

'మిషన్ భగీరథ'తో పరిష్కారం



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ మనీషా

అర్వపల్లి : మిషన్ భగీరథతో గ్రామాల్లో శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారం కానుందని ఎంపీపీ దావుల మనీషా చెప్పారు. మిషన్‌భగీరథ పథకం ద్వారా జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఆవాసం గోపాలపురంలో రూ. 8.50లక్షలతో నిర్మించతలపెట్టిన ఓవర్‌హెడ్ ట్యాంక్ పనులకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, ఏఈఈ మహేష్, దావుల గోపాల్, సోమయ్య, లింగయ్య, అంజయ్య, మల్లిఖార్జున్, ఎ. కిషన్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఆకునూరి వెంకన్నకు నివాళి



మాట్లాడుతున్న జనార్దన్

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల గ్రామానికి చెందిన న్యూడెమాక్రసీ నాయకుడు ఆకునూరి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న సంస్మరణ సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూడెమాక్రసీ రాష్ట్ర నాయకుడు జె.జనార్దన్, జిల్లా నాయకుడు డేవిడ్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రైతుకూలి సంఘం మండల అధ్యక్షుడు ఆవులమల్లయ్య, కొమ్ము నాగయ్య, వెలుగు శ్రీను, లింగయ్య, వీరయ్య, కోలగాని భిక్షం, కొండ వెంకన్న పాల్గొన్నారు.

Zone Guide

మోడల్‌స్కూల్‌లో దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : పసునూర్ మోడల్‌స్కూల్‌లో 6 నుంచి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 6వ తరగతిలో 5సీట్లు, 7వ తరగతిలో 8, 8వతరగతిలో 12, 9వ తరగతిలో 9, 10వ తరగతిలో 10సీట్ల చొప్పున, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంఈసీ, సీఈసీల విభాగాల్లో సీట్లు ఖాళీగా ఉన్నయని తెలిపారు. విద్యార్థులు ఈనెల 22 వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

సమావేశాలను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నూతనకల్ : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ 28, 29 తేదీల్లో కోదాడలో నిర్వహించే మహిళా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపెల్లి సైదులు కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమావేశం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గుగులోతు బాలకోటి, రాంకోటి, భిక్షం, రామయ్య, నరేష్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎస్‌బీఐ మేనేజర్

మద్దిరాల : చిన్ననెమిల జెడ్పీహెచ్‌ఎస్‌లో ఫర్నీచర్ సమకూర్చుకునేందుకు ఎస్‌బీఐ సిబ్బంది ప్రధానోపాధ్యాయుడు షాబుద్దీన్‌కు శుక్రవారం రూ.8వేల చెక్కు అందజేశారు.

ఇంటర్వ్యూ



ఎస్. మల్లయ్య
అంశం : గుడుంబా పునరావాస పథకం
ఎక్సైజ్ ఎస్‌ఐ, తుంగతుర్తి

అర్వపల్లి :

ప్రశ్న : నియోజకవర్గంలో గుడుంబా పునరావాస కుటుంబాలు ఎన్ని ఉన్నాయి?

జవాబు : గుడుంబా తయారీ, అమ్మకాలను బంద్ చేసిన 61 కుటుంబాలను మొదటి విడతలో పునరావాసం కోసం ఎంపిక చేశాం. వీరిలో ఇప్పటికే 25 కుటుంబాలకు స్వయం ఉపాధి యూనిట్లను అందజేశాం.

ప్రశ్న : 3వ విడత హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు?

జవాబు : ఇప్పటివరకు 80 వేల మొక్కలు గీత కార్మిక సంఘాలకు పంపిణీ చేశాం.

ప్రశ్న : గుడుంబా రహిత ప్రాంతంగా చేశారా?

జవాబు : ఇప్పటివరకు 95శాతం గుడుంబాను నిర్మూలించాం.

ప్రశ్న : పాత మద్యం దుకాణాలకు గడువు ఎప్పటి దాకా ఉంది?

జవాబు : ప్రస్తుతం కొనసాగుతున్న మద్యం దుకాణాలకు గడువు సెప్టెంబర్ 30 వరకు ఉంది. అక్టోబర్ 1 నుంచి కొత్త దుకాణాలు ప్రారంభం అవుతాయి.

క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న మాదిగ జేఏసీ నాయకులు

నాగారం : దళితులపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏపీ మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని మాదిగ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు చిప్పలపల్లి అమర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక మంత్రి హోదాలో ఉండి దళితుల పట్ల అనాలోచితంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. సమావేశంలో మాదిగ జేఏసీ నాయకులు చిప్పలపల్లి ఉపేందర్, అరుణ్, గిరి, సంతోష్, వెంకన్న పాల్గొన్నారు.